ప్రజా

# రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888




Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -257 | పేజీలు - 12 వెల - 03/- | మంగళవారం 30 డిసెంబర్ 2025


## ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

**రెండు ఏసీ బోగీలు అగ్నికి ఆహుతి**

**మంటల్లో చిక్కుకుని ఒకరు మృతి**



యలమంచిలి:**డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**

టాటానగర్ నుంచి ఎర్నాకుళం వెళ్తున్న ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ రైలులో అనకాపల్లి జిల్లా యలమంచిలి రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున మంటలు వ్యాపించి రెండు ఏసీ బోగీలు అగ్నికి ఆహుతయ్యాయి. బయటకు రాలేక ఒకరు మృతి చెందారు.సౌత్ సెంట్రల్ డిఆర్‌ఎం మోహిత్ సోనాకియా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మిగతా 2లో...




## జిల్లాల పునర్విభజనకు కేబినేట్ ఆమోదం

**కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు**

- రాష్ట్రంలోని 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య
- మదనపల్లె కొత్త జిల్లాలో రాయచోటి విలీనం
- రాజంపేటను కడప జిల్లాకు కేటాయింపు
- రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు కేటాయింపు
- గూడూరును తిరుపతి నుంచి నెల్లూరులో విలీనం
- రాయచోటి మార్పుపై కన్నీరు పెట్టుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి,**డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**

జిల్లాల ఏర్పాటు, పునర్విభజనలపై ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయంతో కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో రాష్ట్రంలోని జిల్లాల సంఖ్య 28కి పెరగనుంది. దీనికి సంబంధించి తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిని మదనపల్లె కొత్త జిల్లాకు,మిగతా 2లో...




## ఉన్నావ్ లైంగికదాడి కేసులో సెంగార్‌కు షాక్

**హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీం స్టే**

**'ప్రజా సేవకుడు' అనే పదానికి హైకోర్టు ఇచ్చిన వివరణ తప్పు**

**హర్షం వ్యక్తం చేసిన బాధితురాలు**

**న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందంటూ వెల్లడి**



న్యూఢిల్లీ **డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**

ఉన్నావ్ లైంగికదాడి కేసులో బీజేపీ మాజీ ఎమ్మెల్యే కుల్దీర్ సింగ్ సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన బెయిల్‌పై సుప్రీంకోర్టు స్టే విధించింది. 2017లో ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో ఓ యువతిని ఉద్యోగం ఇస్తానని ఇంటికి పిలిచి నాటి బీజేపీ ఎమ్మెల్యే కుల్దీర్ సింగ్ సెంగార్ లైంగికదాడికి పాల్పడిన ఘటనపై ఆయనకు న్యాయస్థానం జీవిత ఖైదీ శిక్షను విధించిన విషయం విదితమే. అయితే ఆయనకు విధించిన జీవిత ఖైదును రద్దు చేస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై విమర్శలు వెల్లువెత్తాయి. అటు బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. మరోవైపు ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఇద్దరు న్యాయవాదులు అంజలే పటేల్, పూజా శిల్పకర్, సీబీఐ వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. సోమవారం ఈ పిటిషన్లను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జెకె.మహేశ్వరి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది మిగతా 2లో...

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం



**అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా**

**బంగ్లాదేశీయులు ఇక్కడి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం**

**అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా భావిస్తోందని ఆరోపణ**

భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులకు ముప్పుగా పరిణమిస్తున్నారని అన్నారు.మిగతా 2లో...

## నేరాలు తగ్గాయి

**మహిళలకు రక్షణకు పెద్దపీట**

**మత్తు పదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీలో పురోగతి**

**సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల అదుపునకు కృషి**

**2025 వార్షిక నేర నివేదిక విడుదలలో డిజిపి హరీష్ కుమార్ గుప్తా**

అమరావతి,**డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏపీలో క్రైం రేటు బాగా తగ్గిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాల వల్ల నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. 2025 సంవత్సరానికి గాను వార్షిక నేర నివేదికను సోమవారం ఏపీ డీజీపీ విడుదల చేశారు. మిగతా 2లో...



## ముగ్గురు సలహాదారులు

**ప్రకృతి వైద్య సలహాదారుగా సత్యనారాయణ రాజు నియామకం**

**సలహాదారుడిగా పోచంపల్లి శ్రీధర్ రావు**

**రెండేళ్ల పాటు పదవుల్లో కొనసాగనున్న మంతెన, శ్రీధర్ రావు**

అమరావతి,**డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**

ప్రకృతి వైద్య రంగంలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా ఆయనను నియమిస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసింది. ఇకపై ఏపీలో ప్రకృతి వైద్య విధానాల ప్రోత్సాహం, ప్రజల





ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య విధానాల రూపకల్పనలో డాక్టర్ మంతెన ప్రభుత్వానికి సలహాలు అందించనున్నారు.మంతెన సత్యనారాయణ రాజు గత కొన్ని దశాబ్దాలుగా ప్రకృతి వైద్యాన్ని ప్రజల జీవితాలకు దగ్గర చేసే ప్రయత్నంలోమిగతా 2లో...



## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

**హాజరైన సిఎం రేవంత్, విపక్షనేత కెసిఆర్**

**కెసిఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సిఎం వాకబు -కెసిఆర్‌ను కలిసి పలకరించిన మంత్రులు**

**కెసిఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు -అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు**

హైదరాబాద్,**డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది.మిగతా 2లో...

## తిరుమల చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి...


**స్వాగతం పలికిన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు**

**కుటుంబ సమేతంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకోనున్న రేవంత్ రెడ్డి**



తిరుమల,**డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం తిరుమల క్షేత్రానికి చేరుకున్నారు. ఆయనకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను ఛైర్మన్ శాలువాతో సత్కరించి,మిగతా 2లో...



## తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

**ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు**

**క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు -టోకెన్లు ఉన్నవారికే దర్శన భాగ్యం**

# జిల్లాల పునర్విభజనకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

రాజంపేటను కడప జిల్లాకు, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు, గూడూరును తిరుపతి జిల్లా నుంచి నెల్లూరులో కలిపే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ క్యాబినెట్ సమావేశంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి (ఖీజీపూసజీబజీట ఖీ।టటా) కన్నీటి పర్యంతమయ్యారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి మార్పుపై ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. మంత్రి రాంప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఓదార్చారు. జిల్లా కేంద్రం మార్చుకుంటే తలెత్తే సాంకేతికపరమైన ఇబ్బందులను మంత్రికి ఆయన వివరించారు. రాయచోటి అభివృద్ధి విషయాన్ని తాను చూసుకుంటానని చంద్రబాబు ఇచ్చారు. రాంప్రసాద్‌రెడ్డి ప్రస్తుతం రాయచోటి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో సాంకేతిక అంశాలను పక్కన పెట్టి జిల్లాల పునర్విభజనను గత వైసీపీ ప్రభుత్వం చేపట్టడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై స్థానికలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంగా రాయచోటినే ఉంచాలంటూ ఆందోళనలు, నిరసనలకు దిగారు. ముఖ్యంగా ఈ అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాం ప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దాంతో ఈ సమావేశంలో కొద్ది సేపు నిశబ్దం ఆవరించింది. జిల్లా కేంద్రం మార్చుకుంటే ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను మంత్రి రాం ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. రాయచోటి అభివృద్ధిని తాను చూసుకుంటానంటూ మంత్రి రాం ప్రసాద్ రెడ్డికి సీఎ చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితోపాటు రాం ప్రసాద్ రెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చారు. కానీ మీడియా ప్రతినిధులతో మాట్లాడకుండానే రాం ప్రసాద్ రెడ్డి బయటకు వెళ్లిపోయారు.

# ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

(మొదటి పేజీ తరువాయి)

టాటానగర్ నుంచి ఎర్నాకుళం వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు (18189)లో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు ఒంటిగంట సమయంలో యల మంచిలి రైల్వే స్టేషన్‌కు సమీపంలోకి వచ్చేసరికి బీ1, ఎం2 బోగీల్లో మంటలు వ్యాపించాయి. దీంతో, అప్రమత్తమైన ప్రయాణికులు చైన్ లాగారు. అదే సమయంలో పొగలు రావడం గమనించిన లోకో పైలెట్, గార్డ్ యలమంచిలి రైల్వే స్టేషన్లో రైలును నిలిపివేశారు. మంటలు వ్యాపించిన రైలు బోగీలను లోకో పైలెట్లు రైలు నుంచి విడదీసి రైలును దూరం చేశారు. రైలులోని బీ1 బోగీలో 76 మంది, ఎం2 బోగీలో 82 మంది ప్రయాణికులు ఉన్నారు. అందరు క్షేమంగా దిగిపోగా, బీ1లో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన సుందర్ చంద్రశేఖర్ (70) రైలు దిగలేక బోగీలో ఉండిపోయి మంటల్లో కాలిపోయి మృతి చెందారు.

రైలు బోగీలకు వ్యాపించిన మంటలను యలమంచిలి, నక్కపల్లి, అనకాపల్లి నుంచి నాలుగు అగ్నిమాపక వాహనాలు సుమారు నాలుగు గంటల పాటు కష్టపడి అదుపులోకి తీసుకొచ్చాయి. అనంతరం సుమారు తెల్లవారుజామున 5.30 గంటలు సమయంలో బీ1, ఎం2 బోగీలను, వాటిలో ప్రయాణికులను అక్కడే వదిలేసి రైలు బయలుదేరి వెళ్లింది. ఆ కాలిన బోగీలను యలమంచిలి రైల్వే యార్డ్‌కు తరలించారు. ఈ రెండు బోగీల్లోని ప్రయాణికులను బస్సుల్లో సామర్లకోట వరకు తరలించి, అక్కడ ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌కు రెండు అదనపు బోగీలను అమర్చి ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చే ఏర్పాట్లు చేసినట్లు డిఆర్ఎం తెలిపారు. చంద్రశేఖర్ మృతదేహాన్ని యలమంచిలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం అందిస్తామని డిఆర్ఎం తెలిపారు. రైల్వే క్లూస్ టీం, ఫొరెన్సిక్ టీం వారు రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. దర్యాప్తు అనంతరం ప్రమాదానికి కారణాలను వెల్లడిస్తామని డిఆర్ఎం తెలిపారు.

**కదిలిన అనకాపల్లి జిల్లా యంత్రాంగం**

రైలు ప్రమాదం విషయం తెలిసిన వెంటనే అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పి తుహిన్ సిన్హా తమ పరివారంతో అక్కడకు వచ్చి పరిశీలించారు. స్థానిక రెవెన్యూ అధికారులు ప్రయాణికులకు అల్పాహారం అందించి, వారిని బస్సుల్లో పంపించే ఏర్పాట్లు చేశారు. రైల్వే డీఐజీ బి.సత్య ఏసుబాబు, అనకాపల్లి ఆర్డిఓ షేక్ అయేషా, యలమంచిలి తహశీల్దార్ వరహాలరావు యలమంచిలి సీఐ ధనుజయరావు, ఎస్ఐ సావిత్రి, రైల్వే అధికారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

## ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు

### క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు -టోకెన్లు ఉన్నవారికే దర్శన భాగ్యం

**తిరుమల,డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**

శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనాన్ని దివ్య అనుభూతిగా మార్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి అన్నారు.

ఈసారి వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్ల కేటాయింపులో విధానాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. వైకుంఠ ద్వార దర్శన విధులకు వచ్చిన సిబ్బంది వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకుని సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అధికారులతో అన్నారు. భక్తుల భద్రత, రద్దీ నిర్వహణకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ సాంకేతికత ద్వార భక్తులు, వాహనాల రద్దీపై ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. టీటీడీ, పోలీస్, విజిలెన్స్ విభాగాల నుండి ఐటీ నిపుణులు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు భక్తుల సమాచారాన్ని అప్డేట్ చేస్తూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల సెంటర్ లో ప్రదర్శించాలని చెప్పారు. భవిష్యత్తులో తిరుమలకు వచ్చే భక్తుల కోసం సమస్య రహిత వ్యవస్థను నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ అదనపు ఈవో శ్రీ సి. హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. క్యూలైన్లలో ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలు, అన్న ప్రసాదం పంపిణీ, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించి భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనాలు పురస్కరించుకుని చాలా వరకు ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులు కూర్చునేవిధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు, తాగునీటి సౌకర్యం, క్యూలైన్లకు అనుసంధానంగా అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. చలికాలం కావడంతో క్యూలైన్లలోని అన్న ప్రసాదాల పంపిణీ కేంద్రాల్లో అన్న ప్రసాదాలు చల్లబడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులకు తాగునీరు అందించేందుకు అదనంగా మొబైల్ వాటర్ డ్రమ్స్, మూడు మొబైల్ ఫుడ్ వ్యాన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తుల కోసం టీటీడీ అందుబాటులో ఉంచిన సదుపాయాలను వినియోగించు కునేందుకు వివిధ భాషల్లో సూచిక బోర్డులను కూడా క్యూలైన్లలో మరియు ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ టీటీడీ క్యూలైన్లలో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని సంయమనంతో స్వామివారిని దర్శంచుకోవాలని తెలియజేశారు.తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలను పురస్కరించుకుని విచ్చేసే భక్తుల రద్దీ దృష్ట్యా డిసెంబర్ 28 నుండి జనవరి 7వ తేది వరకు తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్ లో భక్తులకు ఇచ్చే ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీని రద్దు చేయడం జరిగింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించవలసిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేయడమైనది.తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు. తొలి మూడు రోజులు అనగా, డిసెంబర్ 30, 31 మరియు జనవరి 01వ తేదీల్లో ఈ-డిప్ ద్వారా టోకెన్లు పొందిన భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం.

టోకెన్ పొందిన భక్తులు తమకు కేటాయించిన తేదీలలో నిర్దేశిరచిన సమయానికి మాత్రమే తిరుమలలోని దర్శన ప్రవేశ మార్గాలకు చేరుకోవాల్సి ఉంటుంది. వైకుంఠ ఏకాదశి నుంచి పదిరోజుల పాటు తిరుమలలో భక్తులకు ఏ ఇబ్బందులూ రాకుండా పక్కాగా ఏర్పాట్లు చేసినట్లు తితిదే అదనపు ఈఓ వెంకయ్య చౌదరి వెల్లడించారు. తొలిరోజు ప్రొటోకాల్ దర్శనాలు ముగిసిన వెంటనే స్లాటెడ్ సర్వదర్శనం మొదలవుతుంది. సోమవారం అర్ధరాత్రి తర్వాత 1:30 నుంచి మంగళవారం రాత్రి 11:45 గంటల మధ్య.. 20 గంటల పాటు సామాన్యులకే అవకాశం కల్పిస్తాం. సుమారు 70వేల మందికి దర్శనం చేయించాలన్నది లక్ష్యం. ఏ రోజు టోకెన్ పొందితే, అదేరోజు దర్శనం చేయించేలా గంటలవారీగా లెక్కలు కట్టి అమలుచేస్తాం. ఇందుకోసం ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను వినియోగించనున్నాం. భక్తులు టోకెన్‌పై నిర్దేశిరచిన సమయానికి, సూచించిన ప్రదేశానికి రావాలి. వేచి ఉండే భక్తులకు పులిహోర, చక్కెర పొంగలి, దద్దోజనం తదితర 16 రకాల ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నాం. మొదటి మూడు రోజులు 24 గంటలూ అన్నప్రసాదాలు, వేడి పానీయాలు కాఫీ, టీ, బాదం పాలు, చిన్నపిల్లలకు పాలు సిద్ధంగా ఉంటాయి. నిత్యం 4.30 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచుతున్నాం. లడ్డూ కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించేందుకు డిజిటల్ పేమెంట్ కియోస్క్‌లు ఏర్పాటుచేశాం. నగదురహితంగా స్లిప్పులు పొంది నేరుగా లడ్డూలు తీసుకోవచ్చు. పూర్తిగా ఆటోమేటెడ్ సిస్టమ్‌లో గదులు కేటాయిస్తున్నాం. కొత్తగా అందుబాటులోకి వచ్చిన వెంకటాద్రి నిలయం (పీఎస్సీ -5)లో అద్భుత వసతులున్నాయి. భక్తులు గదుల కోసం వేచిచూడకుండా, ఇక్కడ స్నానాదులు ముగించుకుని తమ స్లాట్ ప్రకారం దర్శనానికి వెళ్తే మంచిదని సూచించారు.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు.జీహెచ్‌ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్‌ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు.దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది. సాగునీటిపై షార్ట్ డిస్కషన్‌ను అనుమతించి సాధ్యమైనంత వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణతోనే నెట్టుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలను ఎక్కువ రోజులు సాగదీయకుండా రెండు, మూడు రోజుల్లోనే ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, అసెంబ్లీ చరిత్రలో మొదటిసారిగా జ్యుడీషియరీ క్యాడర్ నుంచి వచ్చిన అధికారి ఆర్ తిరుపతి అసెంబ్లీ కార్యదర్శి హోదాలో

శాసనసభను నడిపించబోవడం విశేషం. ఇప్పటి వరకు అసెంబ్లీ క్యాడర్ అధికారులే ఈ బాధ్యత నిర్వర్తించేవారు.

# నేరాలు తగ్గాయి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు రక్షణ, మత్తు పదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీ వంటి అనేక వాటిలో మంచి పురోగతి సాధించామని చెప్పుకొచ్చారు. నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ నేరాలను మరింత తగ్గించేలా నూతన ఏడాదిలో పోలీసులు పని చేస్తారన్నారు. వచ్చే పదేళ్లల్లో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై వర్క్‌షాపు నిర్వహిస్తున్నామని అన్నారు. పోలీసు విధుల్లో వచ్చిన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, ఎలా అందిపుచ్చుకోవాలో వివరిస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్‌షాపు ఉంటుందని వెల్లడించారు. అలాగే ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ.. ఎలా చేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్క్‌షాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. అప్పా ఒక్కటే మనకు పెండింగ్‌లో ఉందని.. దానిపై త్వరలోనే ప్రకటన వస్తుందని తెలిపారు. చట్టానికి అందరూ సమానమే అని.. వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇందులో విజయం, అపజయం ఉండదని.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవమే తమ విధి అని స్పష్టం చేశారు. సేఫ్ ఏరియా అనుకుని కొంతమంది నక్సలైట్లు ఏపీలోకి వచ్చారని.. కానీ ఎప్పటికప్పుడు తాము నిఘా ఉంచి వారందరినీ పట్టుకున్నామన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద గ్యాంగ్స్ ఉన్నాయని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఆ దేశానికి నగదు వెళ్లిపోతుందని చెప్పారు. అందుకే ఇటువంటి కేసులలో నగదు వాపస్ అనేది చాలా కష్టమైన పని అని తెలియజేశారు. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్రం ఇచ్చిన నివేదిక ప్రకారం 36వ స్థానంలో ఏపీ ఉందనే వార్తలు వాస్తవం కాదని తేల్చిచెప్పారు. అది పాత సిస్టమ్ అని.. మన డేటాకు, వారి డేటాకు మధ్య ఉన్న తేడా వల్ల అలా వచ్చిందన్నారు. అప్పుడు వారి డ్యాష్ బోర్డులో తప్పు ఉందని తాము వారికి లేఖ రాశామని అన్నారు. ఇప్పుడు చూడండి.. డ్యాష్ బోర్డులో ఏపీ ఎక్కడ ఉందో తెలుస్తుందని తెలిపారు.

# తిరుమల చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి...

(మొదటి పేజీ తరువాయి)

శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ కూడా పాల్గొన్నారు.

రేపు (మంగళవారం) ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శ్రీవారిని దర్శించుకోనున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన వైకుంఠ ద్వార దర్శనం చేసుకోనున్నారని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.

కాగా, సీఎం రేవంత్ రెడ్డి రేపు సాయంత్రం హైదరాబాద్ తిరిగి వస్తారు. ఎల్లుండి నుంచి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారు.

# ముగ్గురు సలహాదారులు

(మొదటి పేజీ తరువాయి)

ముందుండి పనిచేస్తున్నారు. మందులపై ఆధారపడకుండా ఆహార నియమాలు, జీవనశైలి మార్పుల ద్వారా అనేక రుగ్మతలకు ఉపశమన మార్గాలు చూపించారు. విజయవాడ సమీపంలోని ఉండవల్లి కరకట్టపై ఏర్పాటు చేసిన 'ప్రకృతి చికిత్సాలయం' ద్వారా వేలాది మందికి సేవలందించారు. అలాగే విజయవాడ, నరసాపురం ప్రాంతాల్లో కూడా ఆయన ఆధ్వర్యంలో ఆరోగ్యాలయం కేంద్రాలు పనిచేస్తూ ప్రజలకు వైద్య సహాయం అందిస్తున్నాయి. టీవీ చానళ్లు, యూట్యూబ్ చానళ్ల వంటి వివిధ మాధ్యమాల ద్వారా కూడా ఆయన ప్రకృతి వైద్య విధానాన్ని విస్తృతం చేస్తున్నారు.ప్రజారోగ్యాన్ని కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల్లో ప్రకృతి వైద్యానికి ప్రత్యేక స్థానం కల్పించాలనే లక్ష్యంతోనే ఈ నియామకం చేసినట్లు సమాచారం. ఆధునిక వైద్యం తో పాటు ప్రత్యామ్నాయ చికిత్సా విధానాలను సమన్వయం చేస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేయాలన్న దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**కార్టూనిస్ట్ శ్రీధర్ కు కూడా కీలక పదవి**

ఇదే సమయంలో, మాస్ కమ్యూనికేషన్ రంగంలో అనుభవం ఉన్న పోచంపల్లి శ్రీధర్ రావును కూడా ఏపీ ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. సమాచార ప్రసారం, ప్రజలతో ప్రభుత్వ కార్యక్రమాల అనుసంధానం వంటి అంశాల్లో ఆయన ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనున్నారు. పోచంపల్లి శ్రీధర్ రావు అంటే ఎవరో కాదు... ప్రముఖ కార్టూనిస్ట్ గా ఆయన పేరుప్రఖ్యాతులు అందుకున్నారు. ఈనాడు దినపత్రికకు సుదీర్ఘకాలం సేవలు అందించారు.

# ఉన్నావ్ లైంగికదాడి కేసులో సెంగార్‌కు షాక్

(మొదటి పేజీ తరువాయి)

బాధితురాలి భద్రతకు సంబంధించిన అంశాలతో సీబీఐ ప్రస్తావించిన అంశాలను ధర్మాసనం పరిశీలించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులను నిలిపివేయడంతో పాటు నిందితుడు కుల్దీప్ సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. బెయిల్ రద్దు పిటిషన్‌పై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సెంగార్‌ను ఆదేశించింది. అలాగే డిసెంబర్ 23న ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు బీజేపీ మాజీ ఎమ్మెల్యే కుల్దీర్ సింగ్ సెంగార్‌ను జైలు నుంచి విడుదల చేయొద్దని సూచించింది. సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వాలని కోరారు.

సెంగార్ తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ దవే, ఎన్. హరిహరన్ వాదనలు వినిపిస్తూ సీబీఐ పిటిషన్‌ను వ్యతిరేకించారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సెక్షన్ 5 కింద 'ప్రజా సేవకుడు (పబ్లిక్ సర్వెంట్)' అనే పదానికి హైకోర్టు ఇచ్చిన వివరణ తప్పుగా ఉందని, చివరికి చట్టాన్ని రూపొందించే వారిని మినహాయింపునకు దారి తీస్తుందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. "చట్టపరమైన సమస్యను పరిగణనలోకి తీసుకోవాలి. ఈ ఉత్తర్వును జారీ చేసిన హైకోర్టు న్యాయమూర్తులు అత్యుత్తమ న్యాయమూర్తులు. కానీ మనమందరం తప్పులు చేసే అవకాశం ఉంది. దయచేసి పోక్సో కింద "పబ్లిక్ సర్వెంట్" అనే దానికి ఈ నిర్వచనాన్ని చూడండి. చట్టం ప్రకారం ఒక కానిస్టేబుల్ ప్రభుత్వ సేవకుడిగా ఉంటాడని, కానీ శాసనసభ సభ్యుడు మినహాయించబడతారని మేము ఆందోళన చెందుతున్నాం" అని అత్యున్నత ధర్మాసనం పేర్కొంది.

**న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉంది : బాధితురాలు**

ఉన్నావ్ లైంగికదాడి కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం పట్ల బాధితురాలు సంతృప్తి వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. "ఈ నిర్ణయంతో నేను చాలా సంతోషంగా ఉన్నాను. సుప్రీంకోర్టు నుంచి నాకు న్యాయం లభించింది. నేను మొదటి నుంచీ న్యాయం కోసం నా గొంతును వినిపిస్తున్నా. నేను ఏ కోర్టుపైనా ఆరోపణలు చేయను. నాకు అన్ని కోర్టులపై నమ్మకం ఉంది. కానీ సుప్రీంకోర్టు నాకు న్యాయం చేసింది. అలానే కొనసాగుతుంది" అని బాధితురాలు అన్నారు.

# బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు బ్యాంకుగా చూస్తోందని ఆయన ఆరోపించారు.

ఆ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తోందని విమర్శించారు. అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు.

బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు.

రిపబ్లిక్
మంగళవారం 30 డిసెంబర్ 2025

# స్పెషల్ క్యాంపుల రెవెన్యూ అర్జీలు వేగంగా, నాణ్యతతో పరిష్కరించాలి

**పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై ప్రత్యేక దృష్టి - ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి -జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశాలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 29)**
తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించిన స్పెషల్ క్యాంపుల ద్వారా వచ్చిన రెవెన్యూ అర్జీలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పెంపొందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పీజీఆర్ఎస్, పెన్షన్ల పంపిణీ, హౌసింగ్, యూరియా లభ్యత తదితర అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చుక్కల భూములు, నిషేధిత జాబితాలో ఉన్న భూములు, రిజిస్ట్రేషన్ కాని భూములకు సంబంధించిన దరఖాస్తులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో ఆదోని, గోనెగండ్ల, కర్నూలు రూరల్, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో అర్జీలు అధికంగా పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే నోటీసులు జారీ చేసి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.
గోనెగండ్ల, సి.బెలగల్, ఓర్వకల్లు మండల సర్వేయర్ లాగిన్‌లలో కూడా అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, ఎండార్స్‌మెంట్ నాణ్యతతో ఇవ్వకపోవడం వల్ల రీ–ఓపెన్ అయిన కేసులు కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓల వద్ద ఎక్కువగా ఉన్నాయని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.
పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌కు సంబంధించి యూరియా, హౌసింగ్, మెడికల్ అండ్ హెల్త్ రంగాల్లో కొంత పురోగతి ఉందని, అదే విధంగా పెన్షన్ పంపిణీ, దీపం, అన్న క్యాంటీన్, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, చెత్త సేకరణలో మరింత మెరుగుదల రావాలని సూచించారు. వీధి దీపాలు లేని ప్రాంతాల్లో డ్రైవ్ మోడ్‌లో వెంటనే ఏర్పాటు చేయాలని డీపీఓలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పెన్షన్ల పంపిణీలో సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా వ్యవహరించాలని స్పష్టం చేశారు. హౌసింగ్ కాలనీల్లో తాగునీరు, వీధి లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణ లక్ష్యాలను సాధించేలా ఎంపీడీఓలు లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి జనవరి 20 నాటికి ఈ–క్రాప్ బుకింగ్ పూర్తిచేయాలని, పెండింగ్ రైతు రిజిస్ట్రేషన్లు త్వరగా ముగించాలని ఆదేశించారు. యూరియా వినియోగం తగ్గించే చర్యలు తీసుకోవడంతో పాటు సహజ వ్యవసాయం, ఉద్యానవన విస్తరణ, డ్రిప్ ఇరిగేషన్ వంటి కార్యక్రమాలను ఆర్ఎస్కే స్థాయిలో అమలు చేయాలన్నారు. వారం రోజుల్లో నష్టపోయిన ఉల్లి రైతులకు పరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, జడ్పీ సీఈఓ నాసర్ రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డీపీఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# దళితులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలి

**-ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్, డిప్యూటీ తహసిల్దార్ పఠాన్ బాబులకు వినతి పత్రం సమర్పించిన డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు**

**పాములపాడు డిసెంబర్ 29 రిపబ్లిక్ న్యూస్:-**
నంద్యాల జిల్లా, పాములపాడులోని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో మిట్టకందాల గ్రామంలో దళితులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీవో– ఎన్.చంద్రశేఖర్, డిప్యూటీ తహసిల్దార్–పఠాన్ బాబు లకు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు గ్రామస్తులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీవీఎంసీ మెంబర్ లింగాల.నాగరాజు మండల అధికారులతో మాట్లాడుతూ పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో సర్వేనెంబర్ 504లో ప్రభుత్వ భూమి 104 ఎకరాల భూమిలో ఎస్సీ దళితులు దాదాపుగా 50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారని అయితే



ఇంతవరకు పట్టాలు మంజూరు చెయ్యలేదని ఆయన అన్నారు. పట్టాలు మంజూరు చేయనందున రైతు భరోసా క్రాప్ లోన్ తీసుకునే అవకాశం లేదని రైతులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి భూ సమస్యల కోసం ప్రభుత్వం రి సర్వే పేరు మీద నిజమైన వ్యవసాయ దారులు ఎవరైతే ఉన్నారో రి సర్వే ప్రకారం వారి పేర్లు పొందపరచి ఎలాంటి తప్పు ఒప్పులు లేకుండా చూసి పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశిస్తే మిట్టకందాల గ్రామంలో రీ సర్వే జరిగి నాలుగు నెలలవుతున్న ఇంతవరకు లబ్ధిదారుల పేర్లు విస్తీర్ణం తెలియజేయడం లేదని వెంటనే సాగు చేసుకుంటున్న లబ్ధిదారులకు వెంటనే పట్టాలు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మిట్టకందాల గ్రామ ప్రజలు, తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.


# చెరువు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**బ్రాహ్మణపల్లి సోత్రియం భూములు పేద ప్రజలకే చందాలి - రైతు కూలి సంఘం జిల్లా కమిటీ డిమాండ్**

**అనంతపురం ప్రతినిధి,**
**డిసెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**
అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కూడేరు మండల తాసిల్దార్ వారినిసోమవారం కలవడం జరిగింది. అందులో భాగంగా అక్రమ రిజిస్ట్రేషన్ల దారులను, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మండల తహసీల్దార్ విచారణలో పాల్గొన్నారు. ఇరువురి సమక్షంలో తహసిల్దార్ విచారణ చేపట్టి, నివేదికను తయారు చేయనున్నట్లు వివరించారు. అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారి రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలిఈ సందర్భంగా రైతు కూలీ సంఘం కమిటీ నాయకులు మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి పరిధి లో సర్వేనెంబర్ 93లో 2024 సంవత్సరమున అక్టోబర్ 4న అఖిల భారత రైతుల సంఘం ఆధ్వర్యంలో పేదల గుడిసెలు వేసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా అక్టోబర్ 28 న జిల్లా నాయకులను కూడేరు మండలం సిఐ అనంతపురం డిఎస్పి ఆఫీసు వద్ద కు రమ్మని చెప్పి అక్కడ అక్రమ అరెస్టు చేశారని,మరుసటి రోజు అక్టోబర్ 29 న తెల్లవారుజామున పోలీసులు దాదాపు 200 మంది ప్రైవేట్ సైన్యంతో వచ్చి... 2000 మంది వేసుకున్న గుడిసెలు తొలగించారని సూచించారు. బ్రాహ్మణపల్లి వాసులు కొందరు సర్వే నెంబర్ 93 లోని భూమి గవర్నమెంట్ భూమి



కాదు, సోత్రియం భూమి అని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. అయితే అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి రిజిస్ట్రేషన్లు రద్దు చేసి చెరువు పోరంబోకు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు ఆ భూమిని ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. అదే రోజు కలెక్టర్ గారికి ఆ భూమికి సంబంధించినటువంటి వివరాలన్నీ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆ భూమిని ఎంక్వయిరీ చేయమని కూడేరు మండలం తాసిల్దార్ వారికి చెప్పగా అక్రమ రిజిస్ట్రేషన్ల దారులను, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులును పిలిచి విచారణ చేపట్టడం జరిగింది. ఈ ఎంక్వయిరీ నిర్వహించే సమయంలో దాదాపు 150 ఉంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ విచారణలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, రైతు కూలి సంఘం కోశాధికారి రాయుడు, రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కిష్ట, ఐ ఎఫ్ టి యు యేసు రత్నం, కమిటీ సభ్యులు ఎర్రిస్వామి, పట్టణ ప్రజల సంఘం వీరనారప్ప, పట్టణ ప్రజల సంఘం కమిటీ సభ్యులు కటారి రాజు, నాగరాజు, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. బ్రాహ్మణపల్లి సోత్రియం భూములు పేద ప్రజలకే చెందాలనిఅఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ, పట్టణ ప్రజల సంఘం జిల్లా కమిటీ,ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.



## వివాహ వేడుకల్లో కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 29,(రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మిగనూరు పట్టణ ఎస్సీ కాలనీ నందు సందె పోగు వారి వివాహ వేడుకల్లో కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరికోట షాలేము మరియు తెలుగుదేశం మైనార్టీ నాయకులు కౌన్సిలర్ కొండాపూర్ ఇస్సాకు మరియు కౌన్సిలర్ అమానుల్లా నాయకులు యాయి అబ్దుల్లా రమణ భాస్కరు హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## మూతపడిన ఎస్సీ హాస్టల్‌ను వెంటనే పునఃప్రారంభించాలి

**జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన**
**బీఎస్పీ కర్నూలు జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 29)** గోనెగండ్ల మండలంలోని గోనగండ్ల గ్రామంలో మూతపడిన ఎస్సీ హాస్టల్‌ను తక్షణమే పునఃప్రారంభించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కర్నూలు జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఐఏఎస్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ఎస్సీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కీలకమైన హాస్టల్ మూతపడటం వల్ల పేద కుటుంబాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే హాస్టల్‌ను పునఃప్రారంభించి విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు అసెంబ్లీ అధ్యక్షులు బంగారప్పా, బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాయలసీమ ఇంచార్జి బొగ్గుల హనుమన్న, బీఎస్పీ నాయకులు రాజేష్, బాలు, రెడ్డిపోగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారుద

## బొడ్డువాని పల్లె గ్రామ ప్రజలు రానున్న సర్పంచ్ ఎంపిటిసి జెడ్పిటిసి ఎలక్షన్లను బహిష్కరిస్తాం

**- రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలి**




**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)** సోమవారం రోజున, ఓర్వకల్లు మండలంలో ఉన్నటువంటి బొడ్డువాని పల్లె గ్రామంలో దాదాపుగా 100 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నటువంటి 200 ఎకరాల పొలాలను ఎస్సీ, బీసీ మైనారిటీ ప్రజలు తమ తాతలు తండ్రులు తాము అనుభవిస్తున్నటువంటి భూములను పట్టా పాస్ బుక్ చేయాలంటూ ఓర్వకల్ మండల ఎమ్మార్వో ని అనేకసార్లు కలవడం జరిగింది . అయితే ఎటువంటి సమాధానం రాలేదు పైగా 100 సంవత్సరాలుగా సాగులో ఉన్నటువంటి భూములను ఫారెస్ట్ లో ఉన్నాయని చెప్పి చెప్పడం జరిగింది,అలాగే ఏ రోజు కూడా బొడ్డువాని పల్లె గ్రామానికి రాలేదు అందుకొరకు బొడ్డువానపల్లె గ్రామ ప్రజలు రానున్న సర్పంచ్ ఎలక్షన్లో ఎంపిటిసి ఎలక్షన్లో జడ్పిటిసి ఎలక్షన్స్ పరిష్కరిస్తున్నాం దయచేసి మా ఊరిని ఆంధ్రప్రదేశ్ మ్యాప్ లో నుండి తొలగించండి ఎందుకంటే బొడ్డువాను పల్లె గ్రామ ప్రజలకు భారత రాజ్యాంగం వర్తించదా బ్రిటిష్ రాజ్యాంగం వర్తిస్తుందా భారత రాజ్యాంగం వర్తిస్తునట్లయితే 100 సంవత్సరాలుగా సాగులో ఉన్నటువంటి భూమిని మాపైన రిజిస్ట్రేషన్ చేసి మాకు పట్ట పాస్ పుస్తకాలు ఇవ్వాల్సినదిగా మేము ప్రభుత్వాన్ని అలాగే అధికారులను కోరుచున్నాము లేనిచో బొడ్డువారిపల్లి గ్రామ ప్రజలు రానున్న ఎలక్షన్ పరిష్కరిస్తున్న ఈ కార్యక్రమంలో బొడ్డువారిపల్లి గ్రామ ఎస్సీలు బీసీలు మైనార్టీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గుట్టపాడు రైతులు ఎమ్మార్వో కు వినతిపత్రం

**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
గుట్టపాడు గ్రామ రైతులమైన మాకు ఓర్వకల్లు పొలిమేరలో 475,476 సర్వే నంబర్లలో 71–04 ఎకరముల గల భూమి కలదు ఈ పొలమునందు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము కానీ ఆ మొత్తం పొలం APIIC కొరకు నోటీసులు ఇవ్వడం జరిగినది,మేము కలెక్టర్ కి మా పొలం ఇవ్వడానికి అంగీకరించడం లేదని అర్జీ ఇవ్వడం జరిగినది కాగా 27/12/2025 వ తేదీన ఎమ్మార్వో గ్రామసభ నిర్వహించినారు కానీ మేము ఇంతకుముందు %APIIC% లో భూములు కోల్పోయిన రైతుల పిల్లలకు ఉద్యోగాలు కానీ %CSR% స్కీం కింద గుట్టపాడు గ్రామానికి ఏ విధమైన అభివృద్ధి జరగలేదు కాబట్టి మా పొలం తీసుకోవడం విరమించుకోవాలని గుట్టపాడు గ్రామ రైతులు కోరడం జరిగింది

# ప్రతి బిడ్డకు సురక్షితమైన శస్త్రచికిత్సే లక్ష్యం

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఘనంగా పీడియాట్రిక్ సర్జరీ దినోత్సవం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 29)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పీడియాట్రిక్ సర్జరీ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పేషెంట్లు పాల్గొని చిన్నారులకు సురక్షితమైన, నాణ్యమైన శస్త్రచికిత్స సేవలు అందించడంలో పీడియాట్రిక్ సర్జన్ల కీలక పాత్రను గుర్తు చేశారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ %డ% సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పిల్లలు పెద్దల కంటే శరీర నిర్మాణం, వ్యాధులు, చికిత్స విధానాలలో పూర్తిగా భిన్నమని తెలిపారు. అందుకే పీడియాట్రిక్ సర్జన్లు ప్రత్యేక శిక్షణతో సిద్ధమై, ప్రతి బిడ్డకు సురక్షితమైన శస్త్రచికిత్స సేవలు అందిస్తున్నారని అన్నారు. కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ, పుట్టిన ప్రతి బిడ్డకు సురక్షితమైన శస్త్రచికిత్స సదుపాయాలు పొందే హక్కు ఉందని పేర్కొన్నారు. చిన్నారుల వైద్యంలో ప్రభుత్వం ఆధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తూ, నిపుణులైన వైద్యులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. పిల్లలకు సమయానుకూలంగా చికిత్స అందించేందుకు తల్లిదండ్రులు ఆలస్యం చేయకుండా ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. ప్రతి బిడ్డ ఆరోగ్యం తమ ప్రథమ కర్తవ్యమని ఆమె పేర్కొన్నారు.

పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డా. శివకుమార్ మాట్లాడుతూ, తమ విభాగంలో అత్యుత్తమ సదుపాయాలు, ఆధునిక పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉండటంతో రాష్ట్రంలోనే ప్రముఖ సేవలు అందిస్తున్నామని తెలిపారు. పుట్టిన కొద్ది రోజుల శిశువులకు అవసరమయ్యే అత్యవసర శస్త్రచికిత్సలతో పాటు, జన్యుపరమైన లోపాలు, అబ్డోమినల్ మరియు ఛాతీ సంబంధిత శస్త్రచికిత్సలను అత్యంత నైపుణ్యంతో నిర్వహిస్తున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డా. శివకుమార్, పీడియాట్రిక్ హెచ్ఓడీ డా. శారద, అనస్థీషియా ప్రొఫెసర్ డా. రామ్ శివ నాయక్, పీడియాట్రిక్ అసిస్టెంట్లు, పీజీలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ విభాగంలో అకస్మిక తనిఖీ

## వైద్య సిబ్బంది గైర్హాజరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన అడిషనల్ డీఎంఈ - సూపరిండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 29)**
కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ విభాగంలో ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ %డ% సూపరిండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు సోమవారం అకస్మిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమర్జెన్సీ విభాగంలో విధుల్లో ఉండాల్సిన డ్యూటీ అసిస్టెంట్ ఫిజిషియన్ ( డి ఎ పి) అందుబాటులో లేకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో నిరంతర వైద్య సేవలు అందించాల్సిన సమయంలో వైద్య సిబ్బంది గైర్హాజరు కావడం తీవ్ర నిర్లక్ష్యమని వ్యాఖ్యానించారు.

అలాగే ఎమర్జెన్సీ విభాగంలో అత్యవసర సేవలకు కీలకమైన ఈసీజీ టెక్నీషియన్ కూడా విధుల్లో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హృదయ సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఈసీజీ పరీక్ష నిర్వహించడం అత్యంత అవసరమని, ఈసీజీ టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడం రోగుల ప్రాణాలకు ప్రమాదకరమని స్పష్టం చేశారు.

ఈ తనిఖీ అనంతరం సంబంధిత విభాగాధికారులకు తక్షణమే సూచనలు జారీ చేసి, ఎమర్జెన్సీ విభాగంలో సిబ్బంది హాజరు కచ్చితంగా ఉండేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ అప్రమత్తంగా ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. క్యాజువాలిటీ విభాగంలో డీఏపీ, డీఏఎస్ అసిస్టెంట్ అందుబాటులో లేకపోతే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్‌కు సూచించారు.

# ప్రజా ఫిర్యాదులపై చట్టపరంగా న్యాయం చేస్తాం

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 101 వినతులు: బాధితులతో నేరుగా మాట్లాడిన ఎస్పీ





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 29)**
ప్రజా ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హామీ ఇచ్చారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 101 ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడిన ఎస్పీ వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి ఫిర్యాదుపై త్వరితగతిన స్పందించి, చట్టపరంగా పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

కోడుకులు పట్టించుకోవడం లేదని న్యాయం చేయాలని కర్నూలు, కల్లూరు ప్రాంతానికి చెందిన బి. అయ్యప్ప వినతి.

లోన్ ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కర్నూలు, కృష్ణానగర్‌కు చెందిన వినయ్ బాబు ఫిర్యాదు.

హైదరాబాద్ క్లౌడ్ ఫాక్స్ టెక్నాలజీలో ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేశారని కర్నూలు లక్ష్మీ టౌన్‌షిప్‌కు చెందిన చరణ్ రాజ్ ఫిర్యాదు.

బంగారం తాకట్టు పెట్టి తిరిగి ఇవ్వడం లేదని ఎమ్మిగనూరుకు చెందిన అబ్దుల్ ఫిర్యాదు.

భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా డబ్బులు తీసుకున్నారని వెల్దుర్తి మండలం రత్నపల్లి గ్రామానికి చెందిన బోయ రవికుమార్ వినతి.

హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని రూ. 2.40 లక్షలు తీసుకుని మోసం చేశారని నంద్యాల జిల్లా నందికొట్కూరు ప్రాంతానికి చెందిన సాయి చరిత ఫిర్యాదు.

ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదులన్నింటినీ చట్టప్రకారం విచారించి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, శ్రీనివాస నాయక్, రామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు

# విశాఖ నగరపాలక సంస్థలో పది జోన్లు

## జనవరి 1 నుంచి కార్యకలాపాలు ప్రారంభించాలి

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశం




**విశాఖపట్టణం,డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)** మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో పునర్వ్యవస్థీకరించిన 10 జోనల్ కార్యాలయాల్లో జనవరి 1 నుంచి కార్యకలాపాలు ప్రారంభించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మార్పులకు అనుగుణంగా జోనల్ కార్యాలయాలు, అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు.జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు జోనల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. జీవీఎంసీ పరిధిలో జోనల్ పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందని.. అందుకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న 8 జోన్లను 10కి పెంచినట్లు కమిషనర్ పేర్కొన్నారు. జనవరి 1వ తేదీ నుంచి 10 జోనల్ కార్యాలయాలు పనిచేయాలని, అందుకు సంబంధించిన ఫైల్స్, రికార్డులు తారుమారు కాకుండా ఒక క్రమ పద్ధతిలో ఆయా జోన్లకు తీసుకువెళ్లాలన్నారు. ఇకపై సిబ్బంది, అధికారులు ఆయా జోనల్ కార్యాలయాల నుంచే విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్లను ఆదేశించారు. ఆయా జోనల్ కార్యాలయాల పరిధిలో ఉన్న వార్డులు, సచివాలయాలను ప్రజలకు తెలిసే విధంగా సచివాలయాల వారీగా వార్డు కార్యదర్శులు అవగాహన కల్పించాలని జోనల్ కమిషనర్లు, అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఇకపై జీవీఎంసీ కల్పిస్తున్న సంక్షేమ పథకాలు మౌలిక సదుపాయాలు,సేవలు ఆయా జోనల్ కార్యాలయాల ద్వారా పొందాలని కమిషనర్ తెలిపారు.

# పోర్టు అథారిటీ డిప్యూటీ ఛైర్ పర్సన్‌గా రోష్ని అపరాంజి



**విశాఖపట్టణం,డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**విశాఖపట్నం పోర్టు అథారిటీ డిప్యూటీ ఛైర్ పర్సన్‌గా మహిళా ఐఏఎస్ అధికారి రోష్ని అపరాంజి కోరాటి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ పోర్టులో ఈ పదవిని చేపట్టిన తొలి మహిళా ఐఏఎస్ అధికారి కావడం విశేషం. విశాఖ పోర్టు అథారిటీకి డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా నియమితులవడానికి ముందు డిప్యుటేషన్‌పై విశాఖ స్పెషల్ ఎకనామిక్ జోన్ లో జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు. 2018లో ప్రజా పరిపాలనలో విశిష్ట సేవలకుగాను ప్రధాని అవార్డు సహా అనేక పురస్కారాలు అందుకున్నారు.అస్సాం-మేఘాలయ కేడర్‌కు చెందిన ఆమె తన విద్యాభ్యాసమంతా విశాఖలోనే పూర్తి చేశారు. ఆమె తండ్రి విశాఖపట్నం పోర్టు హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించారు. తండ్రి సేవలు అందించిన సంస్థకు కుమార్తె డిప్యూటీ ఛైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. ఏప్రిల్ 3, 1984లో జన్మించిన రోష్ని.. ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో ఆమెకు విస్తృత పరిపాలనా అనుభవం ఉంది. అస్సాంలోని జోర్హాట్ జిల్లాకు అదనపు ఉప కమిషనర్‌గా, అదే జిల్లాకు కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా సేవలందించారు.

----------------

# ప్రాణాంతకంగా చైనా మాంజా

## చైనా మాంజా తగిలి యువకుడి గొంతుకు గాయం

**హైదరాబాద్,డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్):** హైదరాబాద్ నగరంలో చైనా మాంజా ఆందోళన కలిగిస్తోంది. చైనా మాంజాలు ప్రాణాలు తీస్తున్నాయనే కారణంతో దాని వాడకంపై ప్రభుత్వం నిషేధం విధించింది. అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, నిఘా లేకపోవడం వల్ల దానిని అందరూ యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. చాలా తక్కువ ధరకే దొరుకుతుండడంతో అందరూ పతంగులు ఎగరేయడానికి చైనా మాంజాని వినియోగిస్తున్నారు. అయితే ఇది చాలా మంది ప్రాణాలు తీస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఒక వ్యక్తి చైనా మాంజా వల్ల గొంతు కోసుకుపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు . తాజాగా మరో వ్యక్తి చైనా మాంజా వల్ల తీవ్ర గాయాలపాలయ్యాడు. హైదరాబాద్ పాతబస్తీ నవాబ్ సాబ్ కుంటకు చెందిన జమీల్ అనే యువకుడు చార్మినార్ వైపు బైక్ వెళుతున్నాడు. శంషీర్ గంజ్ ప్రాంతంలో చైనా మాంజా అతడి గొంతుకు తగిలి కోసుకు పోయింది. దీంతో అతడు తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు వెంటనే అతడిని హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

# వెల్దుర్తి మండల ప్రజలకు ముందుగా పోలీసువారి తరుపున 2026 వ నూతన శుభాకాంక్షలు

**పత్తికొండ ప్రతినిధి, డిసెంబర్ 29. ( రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం రోజున,వెల్దుర్తి మండల ప్రజలకు ముందుగా వెల్దుర్తి పోలీసు వారి తరపు నుండి 2026 వ నూతన సంవత్సర శుభాకాంక్షలు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదనే ఉద్దేశంతో 31-12-2025 వ తేదీన సాయంత్రం నుండి వెల్దుర్తి పోలీసు వారు వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు మరియు ఓపెన్ డ్రింకింగ్ కేసులను నమోదు చేయడం కొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం అయినది. కావున మండల ప్రజలకు ఈ క్రింది సూచనలు/హెచ్చరికలు జారీ చేయడం జరిగినది.(1) ప్రతి ఒక్కరూ కూడా ప్రశాంత వాతావరణంలో ఎవరి ఇల్లు దగ్గర వాళ్లు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి. మీ వేడుకలు ఇతరులకు ఎలాంటి అసౌకర్యము కలిగించకుండా చూసుకోవాలి,

(2) బస్టాండ్ లలో, రోడ్లపై నూతన సంవత్సర వేడుకలకు అనుమతి లేదు.(3) మైనర్లకు వాహనాలు ఇచ్చిన ఎడల ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు కూడా ముద్దాయిలు అవుతారు. తల్లిదండ్రుల పై కూడా కేసులు నమోదు చేయబడును.కావున తల్లిదండ్రులు మీ పిల్లలను, అదుపులో ఉంచుకోవాలి. (4) మద్యం తాగి వాహనం నడపరాదు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో దొరికిన యెడల వాహనము సీజ్ చేయబడును. మరియు కోర్టు వారికి 10,000/- రూపాయలు జరిమానా కట్టవలసి ఉంటుంది.(5) వాహనాన్ని అతివేగంగా నడపకూడదు, ఎక్కువ సౌండ్ చేస్తూ నడపరాదు.(6) మోటార్ సైకిల్ లతో ర్యాలీలు చేయడం నిషేధము, ఎవరైనా ఆ విధంగా ర్యాలీ చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి.(7) బహిరంగ ప్రదేశాలలో మద్యము తాగడం కూడా నిషేధము, అట్లు దొరికిన యెడల వారిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయబడును.

8) నూతన సంవత్సరాల వేడుకలలో తాగి డ్రైవ్ చేసి ఏదయిన ఆక్సిడెంట్ జరిగి ఎవరికయినా ప్రమాదం జరిగి ప్రాణాపాయం మరియు గాయాలు కలిగిన ఇరు కుటుంబాలూ బాధపడతాయి. కావున తల్లి తండ్రులు జాగ్రత్త వహించాలి. కావున పై సూచనలు అన్ని పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా, శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని మండల ప్రజలను కోరుతున్నాము

# మండల స్థాయి వ్యవసాయ సమన్వయ సమావేశం




**అవుకు డిసెంబర్ 29 రిపబ్లిక్ (న్యూస్ )**
కోయిలకుంట్ల డివిజన్‌లోని మండల సమాఖ్య కార్యాలయం,అవుకు నందు వ్యవసాయ శాఖ, %రాజు%% మరియు అనుబంధ శాఖలతో కలిసి ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించబడినది.

ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ మతి కలిమన్నిసా గారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు ఖర్చుల తగ్గింపు, నేల సారవంతం పెంపు మరియు దీర్ఘకాలిక ఆదాయ అవకాశాల గురించి వివరించారు.%SERP% అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ, సంఘాలలోని ప్రతి మహిళా సభ్యురాలు ఇంటి వద్ద పెరటి తోటలు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే పొలం ఉన్న ప్రతి మహిళ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి మెరుగైన ఆదాయం పొందే దిశగా ముందుకు రావాలని సూచించారు.ప్రకృతి వ్యవసాయ విభాగానికి చెందిన %చీఫ్% శ్రీ రామకృష్ణ ప్రకృతి వ్యవసాయం అమలు విధానాలు మరియు నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫామింగ్ (%చీవీచీఫ్%) గురించి వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం అమలవుతున్న గ్రామాలలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ రూపొందించేందుకు ఈ సమన్వయ సమావేశం నిర్వహించబడిందని తెలిపారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గ్రామస్థాయిలో 3 రోజుల క్యాంపెయిన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బందితో పాటు వ్యవసాయ శాఖ, %రాజు% మరియు ఇతర అనుబంధ శాఖల అధికారులు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ అమలులో భాగంగా ఎంపికైన గ్రామాలలో గ్రామసభలు, ర్యాలీలు మరియు సంఘాల వారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రణాళికను పూర్తిస్థాయిలో అమలు చేయాలని నిర్ణయించారు.అలాగే, అన్ని శాఖల అధికారులు గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమన్వయం చేసుకొని ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌ను విజయవంతంగా పూర్తి చేయాలని సమావేశంలో స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు



# బహుజన సేన ఆధ్వర్యంలోకుప్పంలో ఘనంగా బీసీ ప్రతిఘటన

## కుప్పం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ గారిని కలిసిన బహుజన సేన బృందం






రిపబ్లిక్ న్యూస్ శాంతిపురం (డిసెంబర్ 29) కుప్పంనియోజకవర్గంలో ఘనంగా బీసీల ప్రతిఘటన హక్కుల కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలియజేసిన బహుజనసేన నాయకులు కార్యకర్తలు ఈ విషయంపై బహుజనసేన జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్ గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేకకమిషన్తోబీసీ కులగణన చేపట్టాలిబీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం దామాషా ప్రకారం అందాలి.బీసీ జన గణన పూర్తి అయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి ఈ బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో బీసీ బిల్లు తీర్మానం చేయాలి.స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతులకు దామాషా రిజర్వేషన్ల అమలుకు ముందస్తుగా విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలని ఎన్నికలకు ముందే బీసీల కుల గణన చేపట్టి రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 340 ద్వారా వెనుకబడిన తరగతులకు న్యాయం చేసే దిశగా స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని,రాష్ట్రంలో విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యానికిగాను ప్రక్క రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి బీసీలకు దామాషా రిజర్వేషన్ల కీలకమైన చర్యలు అమలయ్యే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను వాయిదా వేయాలని అందుకు తగు చర్యలు తీసుకోవాలని వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతుల సామాజిక-ఆర్థిక పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేయడానికి, ఖచ్చితమైన ఆధారిత విధాన ప్రణాళిక కోసం ఒక ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలి.ఈ బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను అమలు చేయడం చాలా అవసరమని, అంకితమైన బీసీ కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించిన తర్వాత, వాస్తవ వెనుకబడిన తరగతుల జనాభాను ప్రతిబింబించే ఫలితాల ఆధారంగా, విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థలలో బీసీలకు దామాషా రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప, మరియు జిల్లా నాయకులు కుమార్ ....... కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ కుమార్ నియోజకవర్గ అధికార ప్రతినిధి వేణు శాంతిపురం మండల అధ్యక్షులు జయచంద్ర గారు శాంతిపురం మండల అధికార ప్రతినిధి మంజునాథ్ గారు తదితరులు అంబేద్కర్ అభిమానులు బహుజనసేన కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది...

# రోడ్డు ప్రమాద నివారణలో భాగంగా అవగాహన

### - ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ భాషా







**నంద్యాల క్రైం, డిసెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ బాషా ఆధ్వర్యంలో సోమవారం నంద్యాల పట్టణంలో సిటీ బస్టాండ్ సంజీవనగర్ గేట్ మొదలగు ప్రదేశాలలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు మోటార్ వాహనాల చట్టం యొక్క నియమాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి కలిగి ఉండడంతో పాటు వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించుటకు డ్రైవర్ ప్రక్కన ప్రయాణికులను కూర్చో పెట్టుకొని ప్రజలను రవాణా చేయరాదని, వాహన పరిమితికి మించి ప్రయాణికులను అధిక బరువుతో ఆటోలను నడపరాదన్నారు. నంద్యాల పట్టణంలో పట్టణంలో క్రమశిక్షణగల ట్రాఫిక్ వాతావరణాన్ని పెంపొందించడం కొరకు ఆటోలను ఆటో స్టాండ్ లలో మాత్రమే పార్కింగ్ చేయాలని, ఓవర్ స్పీడ్ తో ఆటోలు నడిపి ప్రమాదంలో పడరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు. పై ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినమైన జరిమానాలు విధించబడతాయని హెచ్చరిస్తున్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 75 ఫిర్యాదులు

## విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం - జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్







**నంద్యాల క్రైం, డిసెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 75 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### ఫిర్యాదులలో కొన్ని:

1).నేను జనవరి 2025 నుండి అక్టోబర్ వరకు నంద్యాల పట్టణంలోని ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలలో పనిచేశాను. నాకు ఇంతవరకు జీతం ఇవ్వకపోగా కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య అనుచితంగా అమర్యాదగా ప్రవర్తిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.నాకు న్యాయం చేయండని మల్లికార్జునయ్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2).నేను ఏఎన్ఎంగా పనిచేయుచున్నాను. నాకు బాలుగ్రం అనే వ్యక్తిగా 2019లో వివాహం జరిగింది. నాతో వివిధ ప్రవేట్ బ్యాంకులలో 30 లక్షలకు పైగా లోన్లు తీసుకుని నాతో సంతకాలు పెట్టించి నా జీతం నుండి ప్రతినెలా 28,000 ఈఎంఐ కట్టేలా, వేరే అమ్మాయిలతో తిరుగుతూ నన్ను మోసం చేస్తున్నాడు. ఆ డబ్బులు నన్ను కట్టమని శారీరకంగా మానసికంగా ప్రతిరోజు నన్ను వేధిస్తున్నాడు. నాకు న్యాయం చేయండని ఓ బాధితురాలు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది.

3).నాకు సంబంధించిన స్థలంలో గడ్డివాము, బర్రెల కొట్టం వేసి శ్రీనివాసులు, నరసింహుడు,వెంకటేశ్వర్లు అనువారు ఆక్రమించుకోవడం జరిగింది.తీసివేయమని చెప్పగా తీస్తామని తీయడం లేదు. నాపై దయవుంచి నాకు న్యాయం చేయండని బండిఆత్మకూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

4).నేను వృద్ధుడను నాకు ఏ ఆధారము లేదు. నాకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు, కోడలు నా భార్యకు సంబంధించిన ఐదు తులాల బంగారం ఇవ్వడం లేదు వారిపై కఠిన చర్యలు తీసుకొని నా బంగారం ఇప్పించి న్యాయం చేయాలని నూనెపల్లె సాదిక్ నగర్ కు చెందిన బాదుల్లా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## నగరపాలక ఇంచార్జీ కమిషనర్ ఆర్జివి కృష్ణ ఆదేశాలు - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 21 అర్జీలు








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 29)**

ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్ (ఎఫ్ఏసి) ఆర్జివి కృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలో ఉన్న నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ వార్డుల నుంచి వచ్చిన మొత్తం 21 అర్జీలను ఇంచార్జీ కమిషనర్ స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, డీసీపీ బి. వెంకటరమణ, ఎంఈ మనోహర్, ఆర్ఓ జునైద్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టిడ్కో అధికారి పెంచలయ్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయుని లో వసతి గృహ నిర్మాణమునకు ఒక లక్ష విరాళం.

### -ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.



**పాణ్యం,ప్రతినిధి, డిసెంబర్ 29.(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మాణము గావించబడుతున్న వసతి గృహము నిర్మాణము నిమిత్తము భక్తులు 1 లక్ష 1116/ లు సోమవారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామకృష్ణ తెలిపారు. కర్నూలు పట్టణంలో చెందిన పంచాగ్నుల మల్లికార్జున శాస్త్రి జ్ఞాపకార్థం కుమారుడు పి.రమేష్ భరద్వాజ్ అనే భక్తుడు వారికి స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా రూ.1,01,116/ లు ఒక లక్ష ఓక వెయ్యి నూట పదహారు రూపాయలు విరాళంగా సమర్పించారని, వారికి ఆలయ మర్యాదలతో అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి శేష వస్త్రములతో సత్కరించి, స్వామివారి ప్రతిమ, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, దాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీర్ బాల్ పురస్కార గ్రహీత శివానిని సన్మానించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

### జాతీయ స్థాయిలో జిల్లా కీర్తిని చాటిన శివాని జిల్లాకు గర్వకారణం : కలెక్టర్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 29)** ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన వీర్ బాల్ దివస్%-%2025 కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వీర్ బాల్ పురస్కారం అందుకున్న మద్దికెర మండలానికి చెందిన క్రీడాకారిణి శివానిని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సోమవారం ఘనంగా సన్మానించారు.కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాలల ధైర్యసాహసాలు, త్యాగాలను స్మరించుకునే వీర్ బాల్ దివస్ సందర్భంగా శివాని రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం జిల్లాకు ఎంతో గర్వకారణమని తెలిపారు.జావెలిన్ త్రో, షాట్పుట్ వంటి క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పథకాలు సాధించి ప్రతిభను నిరూపించిన శివాని, అంగవైకల్యం ప్రతిభకు అడ్డు కాదని చాటిచెప్పిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆమె విద్యార్థులకు, యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ విజయ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా

# 2026 ఆప్టా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

### ఉద్యోగ ఉపాధ్యాయులకు స్నేహపూరిత ప్రభుత్వం

#### సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం సీఎం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 29)** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఛాంబర్లో ఏ.పి. ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 డైరీ మరియు క్యాలెండర్ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు స్నేహపూరిత ప్రభుత్వమని, వారి సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఆర్థిక సంబంధిత సమస్యల పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు మాట్లాడుతూ, ప్రస్తుతం 1 నుండి 10వ తరగతి వరకు నడుస్తున్న పాఠశాలలను 1 నుండి 5వ తరగతుల వరకు ప్రాథమిక పాఠశాలలుగా, 6 నుండి 10వ తరగతుల వరకు ఉన్నత పాఠశాలలుగా విభజించాలని కోరుతూ ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందజేశారు.అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెహది పాఠశాలలకు అమలులో ఉన్న ఆప్షనల్ హాలిడే విధానాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని అభ్యర్థించారు. ఫైనాన్స్ సెక్రటరీ నారాయణ అంధ ఉపాధ్యాయులకు ఫేషియల్ యాప్లో మినహాయింపు కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆప్టా రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటాం





## సెక్రటరీ బాలసుబ్రమణ్యం.

**ఓబులవారిపల్లి డిసెంబర్ 29 రిపబ్లిక్ న్యూస్**

మండల కేంద్రం ఓబులవారిపల్లె పంచాయతీలోని అన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే పంచాయతీ లక్ష్యమని పంచాయతీ సెక్రెటరీ బాలసుబ్రమణ్యం సోమవారం విలేకరులకు తెలియజేశారు, ఓబులవారిపల్లె నడిబడ్డన మర్రిచెట్టు కూడలి నుండి నేరుగా నేరుగా గాదుల నూకనపల్లెకు వెళ్లే రోడ్డు ఎడమవైపు నుంచి కటికం వారి పల్లె, ముదినేపల్లిమీదుగా వై కోటకు వెళ్లే రోడ్డు ఈ కూడలి దగ్గర రామాలయం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఉన్నాయి ఈ దేవాలయం ముందు నుంచి వర్షపు నీరు గృహాల నుండి వెలువడే మురికి నీరు వెళ్లే కాలువ ఉన్నది స్థానికంగా అగ్రకులానికి చెందిన వ్యక్తి ఆంజనేయస్వామి దేవాలయం ముందు బాగాన లేత్ వర్క్ ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తూ మురికి కాలువ నీరు వెళ్లే మార్గం నిలిచిపోయేందుకు కరణమయ్యారు, మురికి నీటి కాలువ పూడిపోయి మురికి నీరు రోడ్డు పైకి చేరి బురద పేరుకుపోయి దుర్వాసన వెదజల్లడం వల్ల పాదాచారులకు రవాణా రాకపోకలకు అసౌకర్యం ఏర్పడింది, నిత్యం వందల మంది సంచరించే ఈ మార్గము మురికినీరు వల్ల దుర్గంధం ఏర్పడి తీవ్ర అసౌకర్యముగా ఏర్పడడంతో ప్రజలు పలుమార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో పంచాయతీ అధికారులు లేత్ మిషన్ నడుపుతున్న వ్యక్తికి వార్నింగ్ ఇచ్చినప్పటికీ అతను పెడచెవిన పెట్టి తన పని తను చేసుకు పోవడంతో పంచాయతీ సెక్రటరీ బాలసుబ్రమణ్యం, ఆర్ డబ్ల్యూ ఎస్, ఏ ఈ సుబ్రహ్మణ్యం ,. ఎండిఓ విజయరావు ఆదేశాల మేరకు పోలీసుల సహాయంతో సోమవారం ప్రజలకు అసౌకర్యంగా ఏర్పడిన దానిని పంచాయతీ సిబ్బందితో తొలగించడం జరిగింది అనంతరం పంచాయతీ సెక్రెటరీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి ప్రజా సమస్యలు ఉన్న మా దృష్టికి వచ్చిన ఎలాంటి సమస్య అయినా పై అధికారులతో సంప్రదించి పరిష్కరించడం జరుగుతుందన్నారు, గ్రామాలలో ఎవరైనా ప్రజలకు అసౌకర్యంగా ఏర్పడే ఎలాంటి పనులు చేసిన అట్టివారిపై చట్టపరంగా కఠిన చర్ల తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు

# ఉత్తమ కార్యకర్త షీల్డ్ అందుకున్న అగ్రహారం నరేష్



**కుప్పం డిసెంబర్ 29(రిపబ్లిక్ న్యూస్)**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తమ పరిధిలోని ఇండ్లను అత్యధికంగా యాప్‌లో పూర్తి చేసిన కార్యకర్తల కృషిని గుర్తిస్తూ, రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి 85 మంది ఉత్తమ కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్త షీల్డ్‌లు పంపించడం జరిగింది. అందులో భాగంగా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కెనమాకులపల్లి పంచాయతీ బూత్ కన్వీనర్ అగ్రహారం నరేష్ పనితీరును గుర్తించిన పార్టీ నాయకులు ఆయనకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్త షీల్డ్ అందజేశారు, అగ్రహారం నరేష్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఉత్తమ షీల్డ్ తన జీవితంలో ఎంతో ప్రాముఖ్యమని, తన ప్రాణం ఉన్నంతవరకు పార్టీ కోసం ప్రజల కోసం శ్రమిస్తానని మాట్లాడారు ,ఈ సందర్భంగా ఆ షీల్డ్‌లను కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబంధిత కార్యకర్తలకు అందజేయడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రజాహిత, సుపరిపాలన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో పార్టీ కార్యకర్తల పాత్ర కీలకమని, వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పార్టీ నాయకులు తెలిపారు.

# తిరుమలలో భారీగా ఏర్పాట్లు

### మరోమారు పరిశీలించిన ఛైర్మన్



తిరుమల,**డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమలలో ఉత్తర ద్వార దర్శనానికి తితిదే విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. వేకువజామునే వివిఐపిల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.నేటి నుంచి శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమలకు రానున్నారు. ఈ నేపథ్యంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. తితిదే సీవీఎస్వో, జిల్లా ఎస్పీ, చీఫ్ ఇంజినీర్, పలు విభాగాల అధికారులు బీఆర్ నాయుడు వెంట ఉన్నారు. శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ క్యూలైన్ ఎంట్రీ పాయింట్స్ వద్ద క్షేత్రస్థాయిలో సదుపాయాలను వారు పరిశీలించారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో 1.89 లక్షల టోకెన్లను ఈ-డిప్ ద్వారా తితిదే కేటాయించింది. టోకెన్లు ఉన్న భక్తులకే ఆ మూడు రోజుల్లో దర్శనం కల్పించనున్నారు. ఎంట్రీ పాయింట్స్ వద్ద టోకెన్ స్కానింగ్ పక్రియను ఛైర్మన్‌కు అధికారులు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా క్యూలైన్ నిర్వహించాలని బీఆర్ నాయుడు అధికారులకు సూచించారు.

# సాయిబాబా దేవుడు కాదంటూ ప్రచారం

### సినీనటి మాధవీలతకు బిగ్ షాక్

### సరూర్‌నగర్ పోలీసుల కేసు నమోదు

హైదరాబాద్,**డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)** ప్రముఖ సినీనటి మాధవీలతకు బిగ్ షాక్ తగిలింది. ఆమెపై సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సోషల్ మీడియాలో సాయిబాబా దేవుడు కాదని తప్పుడు ప్రచారాలు, వ్యాప్తి చేసినందుకు మాధవీలతపై కేసు నమోదు చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... నటి మాధవీలతతో పాటు, ఈ ప్రచారానికి పాల్పడిన పలువురు యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కూడా ఈ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారు పెట్టిన పోస్టు వల్ల ప్రజల భావోద్వేగాలకు నష్టం జరిగిందని ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మాధవీలతతో పాటు మిగతా యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులోని ఇతర వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈక్రమంలో వారి సోషల్ మీడియా ఖాతాలపై నిఘా పెట్టినట్లు సమాచారం. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ఎపిలో మందుబాబులకు శుభవార్త

### రాత్రి 12 గంటల వరకు మద్యం విక్రయాలు

అమరావతి,**డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**

నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మద్యం విక్రయాలు, సేవల సమయాలను పొడిగించేందుకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి అనుమతి మంజూరు చేశారు. ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రత్యేక అనుమతుల ప్రకారం.. డిసెంబర్ 31 మరియు జనవరి 1 రాత్రుల్లో మద్యం దుకాణాలు అర్ధరాత్రి 12 గంటల వరకు విక్రయించవచ్చు. అలాగే బార్లు, (ఇన్-హౌస్) లైసెన్సులు కలిగిన ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థలకు రాత్రి 1 గంట వరకు మద్యం విక్రయాలు, సర్వీస్‌కు అనుమతి ఇచ్చారు. గత ఏడాది నూతన సంవత్సరం సందర్భంగా అమలు చేసిన విధానాన్నే ఈ ఏడాదీ కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం, అక్రమ మద్యం విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల అమలుకు ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్లు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పేర్కొంది.

---------

# ప్రజా ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

## : ముక్కా రూపానంద్ రెడ్డి.







**ఓబులవారిపల్లి డిసెంబర్ 29 రిపబ్లిక్ న్యూస్.**

ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేసి ప్రాధాన్యమిస్తూ చిట్వేలి మండలం కే కందుల వారి పల్లె పంచాయతీ గాంధీనగర్ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగినీరు అందించే లక్ష్యంతో నూతన ఆర్వో ప్లాంట్ నిర్మాణంకు సోమవారం కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, ముక్కా రూపానందరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రైల్వేకోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అనంతరం రూపానంద రెడ్డి మాట్లాడుతూ గాంధీనగర్ గ్రామ ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితం కోసం పరిశుద్ధమైన త్రాగునీరు అవసరమని ఈ గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఈఆర్ఓ ప్లాంట్ ను నిర్మించేందుకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు కుటుంబం గ్రామాలలో త్రాగునీరు రోడ్లు వీధిలైట్లు పలు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ఎందుకు స్ఫూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అని అన్నారు,అరవ శ్రీధర్ మాట్లాడుతూ గ్రామీణప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే గాంధీనగర్ ప్రజలకు ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి మరియు రెవెన్యూ అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు గాంధీనగర్ ప్రజలు ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం వల్ల రూపానంద రెడ్డికి ఎమ్మెల్యే శ్రీధర్ కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ,

# కబ్జాదారులకు అనుకూలంగా రెవిన్యూ అధికారులు

**నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆస్తి కాజేయాలని కుట్ర -కూటమి నేతలు చెప్పిందే వేదంగా పాటిస్తున్న కమిషనర్**

**-ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతోంది -నగరపాలక పరువు కాపాడేలా చర్యలు తీసుకోండి -కలెక్టర్ ను కోరిన మేయర్ మహమ్మద్ వసీం**






**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):**

నగరంలో కూటమి నేతలు చెప్పిందే వేదంగా నగర కమిషనర్ పాటిస్తూ అవినీతిని ప్రోత్సాహస్తున్నారని మీరు చొరవ తీసుకుని నగరపాలక సంస్థ పరువు కాపాడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ను మేయర్ మహమ్మద్ వసీం కోరారు.జిల్లా కలెక్టర్ ఆనంద్ ను మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్,ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు లతో కలసి సోమవారం కలెక్టరేట్ లో కలిసి నగరపాలక సంస్థలో జరుగుతున్న అక్రమాలు,అవినీతి,కమిషనర్ నిర్లక్ష వైఖరి తదితర అంశాలపై పిర్యాదు చేశారు.నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆమె ఆస్తిని కాజేయాలనేఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఓవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాది మంచి పరిపాలన ,వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చాము అని చెపుతుంటే అందుకు భిన్నంగా నగర కమిషనర్ నగరాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారునగరంలోని శారదా నగర్ లో ఉన్న కనకదుర్గ 2024లో రాజమహేంద్రవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని,ఆమెకు వారసులు ఎవరూ లేరనే ఉద్దేశంతో ఆ ఆస్తిని కాజేసేందుకు కొందరు కుట్ర పన్నారన్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆమె ఆస్తిని కాజేయాలనే ఉద్దేశంతో శకుంతల అనే పేరు మీద వీలునామా రాసినట్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి శకుంతల అనే ఆమె శేఖర్ కు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ చేయించినట్లు డాక్యుమెంట్లు చేయించారన్నారు. కబ్జాదారులకు అనుకూలంగా ఎలాంటి ఆధారాలు లేకున్నా రెవిన్యూ అధికారులు గుడ్డిగా కనకదుర్గ పేరు ఉన్న డాక్యుమెంట్లు చూడకుండానే శేఖర్ పేరు మీద రికార్డులు మార్చారని మా పేరు మీద ఉన్న ఇంటిని మరొకరి పేరుతో ఏ విధంగా మార్పు చేస్తారని కనకదుర్గ కుటుంబ సభ్యులు వచ్చి కమీషనర్ బాలస్వామికి పిర్యాదు చేయడం,వివాదం పెద్దది కావడంతో మళ్లీ ఆమార్పు చేసిన పేరును రద్దు చేసి మొదటి పేరు కనకదుర్గ పేరును తిరిగి చేర్చారన్నారు.ఇంత జరుగుతున్నా కమిషనర్ పట్టించుకోకుండా నిద్రపోతున్నారా అని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా నగర పాలక సంస్థ నిధులతో అనేక పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచినా ఏ ఒక్క పని మొదలు పెట్టకుండా కేవలం ఫోటోల కోసం మాత్రమే కూటమి నేతలు భూమిపూజ చేస్తున్నారని ఆయన విమర్శించారు. అదే విధంగా నగరంలో ఇష్టారాజ్యంగా హోర్డింగ్ లు,లాలిపప్ బోర్డ్ లు,ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నా కమిషనర్ పట్టించుకోవడం లేదన్నారు. నగరంలో బిల్డింగ్ అనుమతులు కావాలన్నా,ఎక్కడ నిర్మాణాలు చేయాలన్నా,సెల్లర్ లు నిర్మించుకోవలన్నా కూటమి ప్రజాప్రతినిదికి కప్పం కట్టాల్సి వస్తోందని,కమిషనర్ మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా కూటమి నేతలకు తొత్తుగా మారిపోయారని ఆయన మండిపడ్డారు. నగరంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైందని,ఇదేమిటని సిబ్బందిని తాము అడిగితే ట్రాక్టర్ లకు 8,10 లీటర్లకు మించి డీజల్ ఇవ్వడం లేదని చెపుతున్నారని,డీజల్ కూడా ఇప్పించలేని అసమర్థతలో కమిషనర్ ఉన్నారని ఆయన మండిపడ్డారు. అలాగే టౌన్ ప్లానింగ్ టిపిఎస్ ధర్మవరం నుండి ఓ.డి లో ఉన్నారని తిరిగి వెనక్కు పంపించాలని కమిషనర్ కు ల చెప్పినా పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. కమిషనర్ ప్రభుత్వ నిబంధనలు కూడా పాటించడం లేదన్నారు. నగరంలో ఆస్తులు కలిగి ఇతర ప్రాంతాలు,దేశాలలో స్థిరపడి అనేక మంది ఉన్నారని,అలాంటి వారి ఆస్తులకు నేడు రక్షణ కరువైందని,మీ ఆస్తులను తరచూ గమనిస్తూ ఉండాలని ఆయన సూచించారు. మరోవైపు నగరంలో లా అండ్ ఆర్డర్ కూడా పూర్తిగా అదుపు తప్పుతోందని జిల్లా ఎస్పీ చొరవ తీసుకుని లా అండ్ ఆర్డర్ కాపాడాలని ఆయన కోరారు.నగరంలో రెండు రోజుల క్రితం గుల్జార్ పేటలో స్థానిక కార్పొరేటర్ కుమారునిపై అక్రమ కేసు నమోదు చేయగా ప్రశ్నించేందుకు వెళ్లిన తనతోపాటు కార్పొరేటర్లు,నాయకులపై సిఐ లు అసభ్యంగా దూషించడమే కాకుండా తిరిగి మాపైనే అక్రమంగా కేసు నమోదు చేశారన్నారు.అక్రమ కేసులకు బయపడమని చట్టప్రకారం ముందుకు వెళ్తామని ఆయన స్పష్టం చేశారు.ప్రజాప్రతినిధులనే ఈ విధంగా మాట్లాడుతున్నారు అంటే ఇక సామాన్యులతో ఏవిధంగా ఉంటారో గమనించాలన్నారు. సదరు పోలీసు అధికారులు కూడా ప్రస్తుత ప్రభుత్వం శాశ్వతం కాదని గుర్తించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు చంద్రలేఖ, రాజేశ్వరి,జయలలిత, లావణ్య,ఇషాక్, చంద్రమోహన్ రెడ్డి,కమల్ భూషణ్ రహంతుల్లా ,శ్రీనివాసులు,నాయకులు దాదు,కుళ్ళాయి స్వామి, దాదా ఖలందర్,శ్రీనివాసులు పవన్ ,వినిత్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యాజ్య విధానం-2025పై.. మంత్రి వర్గ ఉపసంఘం భేటి

**న్యాయ శాఖ పటిష్ఠత కోసం చర్యలపై విస్తృత చర్చ**

**జీవోఎం కు హాజరైన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, నాదేండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్య కుమార్ యాదవ్**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం (లిటిగేషన్ పాలసీ) – 2025" ను పరిశీలించడానికి ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం మొదటిసారి భేటీ అయింది.సోమవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్,రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు న్యాయశాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు.సమావేశానికి హోంమంత్రి వంగలపూడి అనిత కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదు. కోర్టులలో అనవసర వ్యాజ్యాలను తగ్గించడం, సమస్యలకు సకాలంలో ప్రభావవంతమైన, ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని చూపడం, ప్రభుత్వ విభాగాలలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మంత్రివర్గ ఉప సంఘం ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం– 2025" ( ఏపీ స్టేట్ లిటిగేషన్ పాలసీ )పై పలు నిర్ణయాలను రూపొందించడంలో భాగంగా మంత్రులు తొలిసారి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు.అనవసరమైన వ్యాజ్యాలను తగ్గించడానికి, కోర్టులపై అధిక భారాన్ని నివారించడానికి, పాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, పరిపాలనా స్థాయిలో వివిధ పద్ధతులను సమీక్షించి మంత్రుల సంఘం సూచనలు చేస్తుందని మంత్రి తెలిపారు.ముందస్తు కేసు నిర్వహణ ద్వారా అప్పీళ్లను న్యాయంగా దాఖలు చేయడానికి, విధానపరమైన జాప్యాలను తొలగించడానికి చర్యలను కూడా మంత్రుల సంఘం సూచిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని సమీక్షించడం, ప్రోత్సహించడం,లోక్ అదాలత్‌లను సంస్థాగతీకరించడం తదితర అంశాలపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. న్యాయశాఖ ను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తదుపరి జీవోఎం సమావేశం నాటికి ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు తెప్పించాల్సిందిగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవికి సూచించారు. గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల లిటిగేషన్ పాలసీ వివరాలు కూడా మంత్రివర్గ ఉప సంఘానికి తెలియ జేయాలని కార్యదర్శి ని ఆదేశించారు.

# ఉచిత పశు వైద్య శిబిరము



**మల్లాపూర్ డిసెంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండల కేంద్రంలో ఉచిత పశు వైద్య శిబిరం పశు వైద్యాధికారి గంగా ప్రసాద్, రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. గొర్రెలు మరియు మేకలలో నట్టలు నివారించుటకు, గొర్రెలు, మేకలకు మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ముందస్తు డోస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ సంగ గంగా రాజం, ఉమ్మడి నారాయణ, కంటె నర్సయ్య, అప్పాల మల్లేష్, దాసరి మహేష్, వార్డు సభ్యులు ముష్కరి రమేష్, అరికుప్పల చిన్న రాజం, కొంపెల్లి రాకేష్, కాషవత్తుల గంగారెడ్డి, అల్లె చంద్రయ్య, కదుర్కపు రాజేందర్, ముత్యాల గంగారాజం, మొరపు గంగారాజం, ఎనుగంటి నరేష్, శనిగారపు నరేష్, ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ సభ్యులను శాలువాలతో సత్కరించి నా మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్ పట్టణం డిసెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కేంద్రం ఇందిరా భవన్లొ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనగా ఎనికైనా టీయూడబ్ల్యూజే ఐజేయు అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించిన జీవన్ రెడ్డి అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్లు వున్నారు

# ఉర్దూ భాష మనందరి భాష.

**స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రభావితం చేసిన "ఉర్దూ"**

**ఉర్దూ భాషాభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు అమలు చేస్తున్నాం**

**రాష్ట్రంలో ద్వితీయ అధికార భాషగా "ఉర్దూ" అమలు**

**భాషలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే**

**ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవ సభలో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్)**
:ఉర్దూ భాష మనందరి భాష అని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం రాత్రి విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవ వేడుకను "సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ " పేరుతో నిర్వహించారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫారుక్ షుబ్లీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ భారతీయ భాషల్లో ఉర్దూ భాష కు ఎంతో చారిత్రాత్మక, విశిష్టత కలిగిన నేపథ్యం ఉందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించేందుకు, చైతన్యాన్ని నింపేందుకు ఉర్దూ భాష నుండి ఉద్భవించిన నినాదాలు, కవితలు, గేయాలు, పద్యాలు అత్యంత కీలకపాత్ర పోషించిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. ఉద్యమ కాలంలో హస్రత్ మొహానీ, రాంప్రసాద్ బిస్మిల్, మహమ్మద్ ఇక్బాల్, గాలిబ్ లాంటి ప్రముఖుల నుండి జాలువారిన ఉర్దూ కవితలు స్వాతంత్ర్య ఉద్యమాన్ని తీవ్ర ప్రభావితం చేశాయని అన్నారు. భాషలను మాట్లాడకపోయినా, నేర్చుకోకపోయినా అంతరించిపోయే ప్రమాదం ఉందని, భాషలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి పేర్కొన్నారు. ఉర్దూ భాషాభివృద్ధి కోసం 50 సంవత్సరాల క్రితం ప్రత్యేకంగా అకాడమీ ని స్థాపించి, రెండవ అధికార భాషగా గుర్తిస్తూ అమలు చేయడానికి పునాది వేయడం జరిగిందన్నారు. ఉర్దూ ఒక మతానికి చెందిన భాష కాదని, ముస్లింలే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల్లో సింధీలు, సిక్కులు, హిందువులు కూడా ఉర్దూను ఎక్కువగా మాట్లాడతారని అన్నారు. ఉర్దూ భాషలో భావోద్వేగం, గాంభీర్యం, కవితా సౌందర్యం ఇలాంటి ఎన్నో విశిష్టతలు మిళితమై ఇమిడి ఉన్న విషయాన్ని మంత్రి ఫరూక్ వివరించారు. అందువల్ల ఉర్దూ భాష"లాంగ్వేజ్ ఆఫ్ లవ్ " గా పిలువబడుచున్నదని మంత్రి తెలిపారు. ఉర్దూ భాషను మనందరి భాషగా ముందుకు తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు చేస్తున్నదని అన్నారు. దేశంలోని ప్రథమ ఉర్దూ యూనివర్సిటీ– మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, హైదరాబాద్ అలాగే రాష్ట్ర విభజనానంతరం కర్నూల్ లో వెలసిన డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి విశేష కృషి వల్లనేనని మంత్రి కొనియాడారు. ఉర్దూ పాఠశాలలు, హాస్టళ్లు, ఉర్దూ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, ఉర్దూ లైబ్రరీలు, పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణ లాంటి ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ ఆవిర్భవించి 50 సంవత్సరాలైన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగిందనిఅకాడమీ చైర్మన్ ఫారూఖ్ షుబ్లీ పేర్కొన్నారు. సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ పేరుతో వారోత్సవ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఉర్దూ భాషాభివృద్ధికి, ఉర్దూను ద్వితీయ భాషగా మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రణాళికా బద్ధమైన చర్యలను ప్రజలకు వివరించేందుకు వారోత్సవాలలో ముఖ్య ఎజెండాతో సమావేశాలు నిర్వహించడం జరిగిందని షుబ్లీ పేర్కొన్నారు. స్వర్ణోత్సవ సభలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడె ప్రసాద్, స్వచ్ఛాశ్రీద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా, దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్ తదితరులు సర్వోత్సవ సభలో ప్రసంగించారు. ఆ తరువాత, దేశం నలుమూలలనుండి వచ్చిన కవులు నిర్వహించిన ఉర్దూ ముషాయిరా అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ఉర్దూ భాషాభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# కె.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాల పీడిని సస్పెండ్ చేయాలి

**ఐక్య విద్యార్థి సంఘాలు**

**విద్యార్థినీలతో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన**

**విద్యార్థినిలతో కలిసి నాయకులు కలెక్టర్ కి వినతి పత్రం**

**పీడీ మీద విచారణ చేసి సస్పెండ్ చేయాలని కోరిన విద్యార్థినిలు**

**విద్యార్థినిల ఇబ్బందులు మంత్రి నారాలోకేష్ కి కనపడవా అంటూ సూటి ప్రశ్న**

**ఆర్జెడి దృష్టికి తీసుకెళ్లినా పీడీ మీద చర్యలు శూన్యం**

**కలెక్టర్ న్యాయం చేయకపోతే పీడీ తిరుకి నిరసనగా ఉద్యమాలు ఉధృతం చేస్తాం ఐక్య విద్యార్థి నాయకులు**






**అనంతపురం ఎడ్యుకేషన్, డిసెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)**
కె.ఎస్.ఎన్ కళాశాల పిడి విద్యార్థినిలను భయభ్రాంతులకు గురిచేస్తూ తన అనుకూలమైనటువంటి వారికి స్పోర్ట్స్లో అవకాశం కల్పిస్తానంటూ తన కాలు కింద పడి ఉండాలననే ధోరణిగా విద్యార్థినిలతో దుర్భాషలాడుతున్నటువంటి తీరుకు నిరసనగా అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినిలతో కలసి నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. అనంతపురం కలెక్టర్ ఆనంద్ దృష్టికి స్వయంగా విద్యార్థినిలతో సమస్యను తెలియజేసి విద్యార్థినీల పట్ల పిడి వ్యవహరించిన తీరుని ఐక్య విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.
ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి కె.ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినిల పట్ల పిడి తీరు ఆసభ్యకరంగా ఉన్నదంటూ ప్రముఖ వార్తాపత్రికల్లో వ్యాసాలుగా వచ్చినా స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రులు, అధికారులు ఏమి మాట్లాడకుండా మౌనంగా ఎందుకు ఉన్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా మహిళా విద్యార్థినీల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నటువంటి పీడీ మీద చర్యలు తీసుకోకుండా మహిళా విద్యార్థినిలని పరామర్శించకుండా ఉండడం ఏమిటని కూటమి ప్రజా ప్రతినిధులని అధికారులని ఉద్దేశించి విద్యార్థి నాయకులు ఉద్యమాలు చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్న కూటమి ప్రభుత్వాన్ని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నించారు. అయితే పీడీ మీద విచారణ చేసి సస్పెండ్ చేసి కొత్త మహిళ పీడిని కళాశాలలో నియమించాలని డిమాండ్ చేశారు. సమస్య పునరావృతం కాకుండా పరిష్కరించే ధోరణిలో కూటమి ప్రభుత్వం విఫలమవుతున్నదని మంత్రి నారా లోకేష్ సకల శాఖల మీద పెట్టిన దృష్టి విద్యార్థుల కష్టాల మీద ద్రుష్టి లేకపోవడం దురదృష్టమని వారు మంత్రి నారా లోకేష్ ని తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. విద్యార్థినిలకు న్యాయం చేయకపోతే ఐక్య విద్యార్థి సంఘాలుగా విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఏఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి,వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేసు, బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, ఏఐఎస్బి జిల్లా నాయకులు విజయ్ ఎన్.ఎస్.యు.ఐ నాయకులు వినోద్, వైస్సార్సీపీ విద్యార్థి విభాగం నగర అధ్యక్షులు కైలాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, నాయకులు పులి కార్తికేయ,ఫయాజ్,బాబా ఇమ్రాన్,మెహరాజ్,శేఖర్, విజయ్,రఫీ,జుబేర్,నరేష్,సాయి, చందు, మల్లీ ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నాయకులు సాయి, ఉస్మాన్,రాజు,కుమార్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వాడలో ఐకెపి సెంటర్ భూమిపూజ

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన చిన్న పట్ల మల్లేశ్వరి సర్పంచ్**







**అందోల్ ప్రతినిధి డిసెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్ )**
వట్టిపల్లి మండల్ మర్వెల్లి గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ చిన్న పట్ల మల్లేశ్వరి వారి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది.
(1) రైతులకు దాన్యం నిల్వ కొరకు ఒక గోదాం నిర్మాణం ఈ నిర్మాణానికి 10లక్షల రూపాయలు మంజూరు
(2) మహిళ అభివృద్ధి కోసం రెండు ఐకెపి సెంటర్ మంజూరు ఒక సెంటరు కీ 10 లక్షలు మంజూరు
(2) పి హెచ్ సి సబ్ సెంటర్ బిల్డింగ్ మంజూరు 20 లక్షల రూపాయలు. చిన్న పట్ల మల్లేశ్వరి తెలియజేశారు.
పలు అభివృద్ధి కార్యక్రమాల లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ చిన్నపట్ల సంగమేశ్వర్ మాట్లాడుతూ మర్వేల్లి గ్రామాన్ని వట్పల్లి మండలంలోని ఒక ఆదర్శ గ్రామంగా తయారు చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో తరుణ్ అగ్రి కల్చర్ సంజీవరెడ్డి ఏపిఎం చంద్రశేఖర్ ఎఇఓ కృష్ణ పంచాయతీ కార్యదర్శి సిసి మానెమ్మ వి ఒ ఏ లక్ష్మి, ధనలక్ష్మి, మాజీ సర్పంచ్ చిన్న పట్ల శివశరణ్, పరమేశ్వర్ పటేల్, రాజు పటేల్, ఉపసర్పంచ్ వెండికోల్ బుమయ్య, మాజీ ఉపసర్పంచ్ చాకలి బస్వరాజు, వార్డు మెంబర్ నాగ్గలరాజు, మంతురి రాజు, సుప్రియ, జగదయ్య, కమ్మరి ఈశ్వరయ్య, ఎర్రం శామాల, కాలాలి రాజమణి, మర్వేల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచిన స్వర్గీయ చీదెళ్ల వెంకటేశ్వర్లు

## -రెడ్ క్రాస్ 22వ నేత్ర దాన సేకరణ



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల పట్టణం నందు గల మూల సాగరంలో నివసిస్తున్న చీదెల్ల వెంకటేశ్వర్లు గారు ఈరోజు మరణించడంతో వారి కుటుంబ సభ్యులలో ఒకరైన వారి కుమారుడు చీదెల్ల రమేష్ గారు స్పందించి వారి తండ్రి చివరి కోరిక మేరకు నేత్రదానం చేయాలని సంకల్పించడంతో, ఈ విషయాన్ని నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ కో ఆర్డినేటర్ ఖండే ఆనంద్ గురూజీకి తెలియజేయడంతో వెంటనే స్పందించి రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల గారికి సమాచారం అందించగా వారు కర్నూలు నుండి టెక్నీషియన్ను పిలిపించి అతని రెండు నేత్రాలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఖండే ఆనంద్ గురూజీ గారు మాట్లాడుతూ నేను రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్గా ఎన్నికైన తర్వాత మరియు భారత్ వికాస్ పరిషత్ నంద్యాల శాఖ అధ్యక్షునిగా ఎన్నికైన ఈ కొద్ది కాలంలోనే ఇప్పటికీ వెంకటేశ్వర్లు గారితో కలిపి 22 మందితో నేత్రాలను సేకరించి రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ హాస్పిటల్కు పంపడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరు కూడా మరణించిన తర్వాత మట్టిలో కలిసిపోయే దానికంటే ఖాళీ బూడిద అయ్యేదానికంటే ఇద్దరికీ చూపులు ప్రసాదించిన వారు అవుతారు కాబట్టి ప్రతి ఒక్కరు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని వారు వారు వారి కుటుంబ సభ్యులకు చివరి కోరికగా నేత్రాలను సమర్పించమని తెలియజేయవలసిందిగా కోరారు, అలాగే మన భారత దేశంలో సంవత్సరానికి సుమారు 50 వేల మందికి పైగా నేత్రాలు కోల్పోయి అంధకారంలో జీవిస్తున్నారు అటువంటి వారికి నేత్రదానం చేసి ఈ సువిశాల ప్రపంచాన్ని చూసే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారునేత్రదానం చేయదలచిన వారు వయసుతో సంబంధం లేకుండా, శుక్లమ ఆపరేషన్ చేయించుకున్న కూడా మరణించిన తర్వాత నేత్రాలను దానం చేయగలరు అలాగే మరణించిన తర్వాత శరీర దానం చేయుటకు కూడా ఇప్పటికీ నలుగురు వ్యక్తులు వారు కుటుంబ సభ్యులకు తెలియజేసి మాకు లిఖితపూర్వకంగా కూడా అందజేశారు. ఇలా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మరిమరి కోరుచున్నాము. చీదెళ్ల వెంకటేశ్వర్లు గారి కుమారుడు రమేష్ గారు మాట్లాడుతూ వారి తండ్రి మరణించిన తర్వాత నేత్రాలను దానం చేయమని నాకు జీవించి ఉన్నప్పుడే చెప్పడంతో వారి చివరి కోరికను తీర్చాలని ఉద్దేశంతో నేను మా కుటుంబ సభ్యులతో చర్చించి మా తండ్రిగారి నేత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే బాబు రావు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా చీదెళ్ల వెంకటేశ్వర్లు ఆదర్శంగా తీసుకొని నేత్రదానం చేయాలని వివరాల కొరకు కండే ఆనంద్ గురూజీకి తెలియజేసిన కూడా వాటిని సద్వినియోగం అయ్యే విధంగా చూస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ రమేష్ ప్రదీప్ ఖండే వెంకటసుబ్బయ్య బాబురావు రాధా శివ లలిత బిందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు ఖచ్చితమైన పరిష్కార మార్గం చూపాలి

## రెవెన్యూ అర్జీలు మినహా పీజీఆర్ఎస్‌కు 151 దరఖాస్తులు -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి అర్జీకి ఖచ్చితమైన పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రెవిన్యూ అర్జీదారుల మినహా 151 మంది దరఖాస్తుదారుల నుండి నుంచి జిల్లా కలెక్టర్ నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టమైన, ఖచ్చితమైన పరిష్కార మార్గాలు చూపాలని అధికారులకు సూచించారు. అర్జీదారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, అధికారులు మరింత చొరవతో ప్రతి దరఖాస్తును నాణ్యతతో పాటు వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కార ప్రక్రియను రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలను సందర్శించి పర్యవేక్షించనున్న దృష్ట్యా, అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రీ-ఓపెన్ అయిన దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏలో ఉన్న అర్జీలు, వీఐపీ గ్రీవెన్స్‌లను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత కాలపరిమితిలోగా వాటిని క్లియర్ చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు

ఆళ్లగడ్డ మండలం, మెట్టపల్లె గ్రామానికి చెందిన కె. లక్ష్మి నరసయ్య (వయస్సు 62 సంవత్సరాలు) తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు కాలేదని పేర్కొంటూ, అర్హతను పరిగణనలోకి తీసుకొని పెన్షన్ మంజూరుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. నంద్యాల మండలం, మూలసాగరం ప్రాంతానికి చెందిన ఆర్. లక్ష్మిరెడ్డి తనకు సర్వే నెం. 10, 11లలో కలిపి 5 ఎకరాల భూమి ఉన్నదని, అయితే పొరుగు భూముల యజమానులు తన పొలానికి వెళ్లేందుకు రస్తా ఇవ్వడం లేదని పేర్కొంటూ, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. దొర్నిపాడు మండలం, రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఎం. రాముడు వైకల్యంతో బాధపడుతున్నారని పేర్కొంటూ, తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు. ఆళ్లగడ్డ మండలం, మిట్టపల్లి గ్రామానికి చెందిన ఎం. ఓబులమ్మ తన భర్త అనారోగ్య కారణంగా మృతి చెందినట్లు తెలియజేస్తూ, తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

# ఈనెల 31వ తేదీనే అవ్వ తాతలకు పెన్షన్లు పంపిణీ

**పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 100% పూర్తి చేయాలి**

**చెత్త సేకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి**

**గ్యాస్ డెలివరీ బాయ్స్ బిల్లులో ఉన్న రేటు కంటే అధిక డబ్బులు వసూలు చేయరాదు**

**డీలర్లు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** డిసెంబర్ 31వ తేదీన పెన్షన్ దారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పలు అంశాలపై ఆర్డీవోలు, తహసిల్దార్ లు, ఎంపీడీవోల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... డిసెంబర్ 31వ తేదీన జిల్లాలో ఉన్న అర్హులందరికీ వంద శాతం పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదని పెన్షన్ పంపినదారులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి పెన్షన్లు అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 31వ తేదీనే పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. పెన్షన్ల పంపిణీ పై పెన్షన్ దారుల నుండి ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని లబ్ధిదారుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకూడదన్నారు. పెన్షన్ పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేయకూడదన్నారు. పెన్షన్ల పంపిణీ పై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు.

మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలన్నారు. చెత్త సేకరణలో పారిశుధ్య కార్మికులు నిర్లక్ష్యం చేయరాదన్నారు.

జిల్లాలో వివిధ గ్యాస్ ఏజెన్సీలలో పనిచేస్తున్న గ్యాస్ డెలివరీ బాయ్ లు ఇంటింటికి గ్యాస్ సిలిండర్లు డోర్ డెలివరీ చేసే సమయంలో ఇంటి యజమానుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. గ్యాస్ బాయ్ లు గ్యాస్ బిల్లులో ఉన్న రేటు కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువ డబ్బులు వసూలు చేయరాదన్నారు. అధిక డబ్బులు వసూలు చేస్తే ఆయా గ్యాస్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డీలర్ షాపు యజమానులు ప్రతినెల రేషన్ సరుకులను సక్రమంగా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు నాణ్యమైన సరుకులు ప్రజలకు ఇవ్వాలన్నారు. సరుకుల పంపిణీలో ప్రజల నుంచి ఎటువంటి వ్యతిరేకత రాకూడదన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న శ్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకంలో ప్రయాణికులకు ఆర్టీసీ బస్టాండ్లలో మెరుగైన వసతులు కల్పించాలన్నారు. ఆర్టీసీ బస్టాండు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని ప్రయాణికులకు మంచినీటిని అందుబాటులో ఉంచాలన్నారు.

# జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పూల నాగరాజు

**ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరితో కలిసి బాధ్యతలు**

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఇతర ముఖ్య నాయకులు**

**నూతన కార్యాలయం ఏర్పాటు దిశగా తొలి సంతకం చేసిన అధ్యక్షుడు**





**అనంతపురం రామ్ నగర్, డిసెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా పూల నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం ఆయన ప్రధాన కార్యదర్శి, ఇతర జిల్లా కమిటీ సభ్యులతో కలిసి కార్యాలయానికి వచ్చారు. ముందుగా కార్యాలయంలో పూల నాగరాజు కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపన అధ్యక్షులు ఎన్టీ రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి, అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు పూల నాగరాజు, శ్రీధర్ చౌదరి, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బివి వెంకటరాముడు, టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుని స్థానంలో కూర్చుని బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఆయనకు బాధ్యతలు అప్పజెప్పారు. అనంతరం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు పూల నాగరాజు తొలి సంతకం నూతన కార్యాలయం ఏర్పాటు కోసం చేశారు. జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయం నిర్మించే ప్రతిపాదన ఉన్న నేపథ్యంలో స్థల సేకరణ, ఇతర వాటి కోసం కలెక్టర్ ను కలిసేందుకు తొలి సంతకంపై ఆ పత్రం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు అధ్యక్ష, కారదర్శులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం వారు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు, టీడీపీ సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులును కలిశారు. అలాగే కమ్మభవన్ లో పార్టీ సీనియర్ నాయకులు సరిపుటి సూర్యనారాయణ, నాగన్న ఇతర పెద్దలతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. వారు నూతన అధ్యక్షుడిని ఘనంగా సత్కరించారు. పార్టీ కోసం మా సహకారం ఎప్పటికీ ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్, టిడిపి అధికార ప్రతినిధి భూలక్ష్మీ, జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమార స్వామి నాయుడు, సింగమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, టిడిపి నాయకులు కొండవీటి సుధాకర్ నాయుడు, జిరాయతి గౌస్ మోద్దిన్, సరిపుటి రమణ, సుధాకర్ యాదవ్, నెట్టెం బాలకృష్ణ, కాయగూరల శ్రీధర్, తొండపునాటి రమేష్, రాయల్ మధు, చేపల హరి, మణిరవి వాల్మీకి, కేశవ నాయుడు, వన్నురప్ప, మణికంఠ బాబు, చెక్క నాగేంద్ర, మున్వర్, గోళ్ళ సుధాకర్ నాయుడు, సంగా తేజస్విని, కురుబ నారాయణస్వామి, ఓంకార్ రెడ్డి, కృష్ణం రఘు, వడ్డే భవాని, లక్ష్మీ నాయుడమ్మ, డిష్ ప్రకాశ్, ఇస్మాయిల్, తాటి మధు, రజాక్, రామకృష్ణ, జాఫర్, ముస్తాక్, బెస్త వెంకటేష్, మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్, రమాదేవి, సురేష్, సికిందర్, దాడి మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీట్ విత్ గ్రీన్' పోస్టర్లను ఆవిష్కరించిన

## రెడ్ క్రాస్ అధ్యక్షురాలు, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రూపొందించిన 'గ్రీట్ విత్ గ్రీన్' పోస్టర్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను బొకేలు, కేకులు వంటి సంప్రదాయ పద్ధతులకు బదులుగా మొక్కలు నాటి, విద్యాసామగ్రి అందజేసే విధంగా జరుపుకోవాలని జిల్లాలోని అధికారులకు పిలుపునిచ్చారు. ఇటువంటి కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందిస్తాయని ఆమె తెలిపారు. జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ అధికారుల నుండి సేకరించిన మొక్కలను ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాటడం, అలాగే సేకరించిన విద్యాసామగ్రిని వసతి గృహాలలోని విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, సెక్రటరీ, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ) అబ్దుల్ సమీతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలు కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించకపోతే, ఆ నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల ప్రతి శాఖ తమకు కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా జల జీవన్ మిషన్, ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన, కృషి వికాస్ యోజన, పోషణ్ అభియాన్, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, మిషన్ వాత్సల్య, త్రిషోన్నతి యోజన, పీఎంఏవై (అర్బన్), ప్రధానమంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని తెలిపారు. ప్రతి పథకానికి సంబంధించి మంజూరైన మొత్తం నిధులు, ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తం, పథకం అమలవుతున్న ప్రాంతాలు, మిగిలి ఉన్న నిధులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, పనులు పూర్తయ్యే గడువు వంటి వివరాలతో మంగళవారం ఉదయంలోగా క్లుప్తంగా నివేదికలను తమకు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# రెవెన్యూ క్లినిక్స్‌తో ప్రజలకు వేగవంతమైన న్యాయం

## ఏడు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 373 దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలో రెవెన్యూ సంబంధిత సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఏడు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజల నుండి మొత్తం 373 దరఖాస్తులను స్వీకరించామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్స్‌కు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ రెవెన్యూ సంబంధిత సమస్యలపై అర్జీలు సమర్పించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ డిఆర్ఓ రాము నాయక్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అన్నీ మండలాల తాసిల్దారులు రెవిన్యూ క్లినిక్స్‌లో ఉత్సాహంగా పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత రెవెన్యూ డెస్క్‌లలో నమోదు చేసి, త్వరితగతిన పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖ అందిస్తున్న సేవల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకం మరింత పెంచి, సంతృప్తి స్థాయిని మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలులోకి తీసుకువచ్చిందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందించడం వల్ల సమస్యల పరిష్కారం మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఏడు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా స్వీకరించిన 373 దరఖాస్తులకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...రెవిన్యూ, గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించిన అర్జీలు – 9, అడంగల్ సవరణలకు సంబంధించిన అర్జీలు – 106, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22–ఎ భూముల సంబంధించిన అర్జీలు – 65, అసైన్డ్ భూములు, భూఆక్రమణలకు సంబంధించిన అర్జీలు – 65, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్‌కు సంబంధించిన అర్జీలు – 33, సర్వే, రీ–సర్వేకు సంబంధించిన అర్జీలు – 63, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించిన అర్జీలు – 32 స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. స్వీకరించిన సమస్యలను త్వరితగరిత్తిన పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి రెవెన్యూ క్లినిక్స్‌ను నిర్వహించి ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# సింగూర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదలపై రైతులకు స్పష్టత ఇవ్వాలి.

**లేదా క్రాప్ హాలిడే ప్రకటించి నష్టపరిహారం చెల్లించాలి. -అయోమయంలో ఉన్న రైతంగం పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం. -మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి.**

**కలెక్టర్ రాహుల్ రాజ్ కు ప్రజావాణిలో వినతి పత్రం**





**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**
సింగూర్ నీటి విడుదలపై రైతులకు స్పష్టత ఇవ్వాలని, లేదా క్రాప్ హాలిడే ప్రకటించి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో
మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...సింగర్ ప్రాజెక్ట్ నుంచి ఘనపూర్ ఆయకట్టకు నీటి విడుదలపై ప్రభుత్వం ఎలాంటి అధికారికంగా ప్రకటన చేయకపోవడంతో అయోమయంలో జిల్లా రైతంగం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సింగూర్ నుండి ఘనపూర్ ఆయకట్టకు నీటిని విడుదల చేయిస్తారా, లేదా క్రాప్ హాలిడే ప్రకటించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తే ఘనపూర్ ఆయకట్ట కింద పంటలు సాగుతాయని, ప్రభుత్వం ఇప్పటికీ సింగూర్ నీల విషయంలో అధికారికంగా ప్రకటన చేయకపోవడం రైతులను అయోమయానికి గురి చేస్తుందని ప్రభుత్వం మొండి వైఖరి తాగదని ఎదవ చేశారు. బిఆర్ఎస్ అయంలో ప్రతి పంటకు నీళ్లు ఇచ్చి పంట కూడా కొన్న ఘనత కేసీఆర్ గారిది అని అన్నారు. సింగూర్ నుండి నీళ్లను హైదరాబాద్కు తీసుకెళ్లకుండా రతన్య చర్యలు ఏర్పాటు చేసి,మెదక్ జిల్లాకె సింగ్ నీళ్లు అంకితం చేసింది కేసీఆర్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని మండిపడ్డారు. వానకాలం జరిగిన నష్టపరిహారం ఇప్పటివరకు రైతులకు చెల్లించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగూర్ నుండి నీటిని విడుదల చేస్తారా లేదా క్రాఫ్ హాలిడే ప్రకటించి రైతులకు నష్టపరిహారం చెల్లిస్తారా అనే విషయమై ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నామని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, మాజీ ఎంపీపీలు కొత్తపల్లి కిష్టయ్య,దుర్గయ్య, మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు సోములు,మాజీ కౌన్సిలర్లు విశ్వం, మాయ మల్లేశం చంద్రకళ,సోహెల్, పట్టణ పార్టీ కోకన్వీనర్లు కృష్ణ గౌడ్ లింగారెడ్డి, సర్పంచ్ లు సాంబశివరావు, మ్యాకల. సాయిలు,పాపన్నపేట్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి
నాయకులు కండెల. సాయిలు, ఏనుగుల.రాజు,మెడిశెట్టి. శంకర్
బట్టి.ఉదయ్,రామచంద్ర రెడ్డి మోహన్ నాయక్ శ్రీనాథ్ రావు, సంగమేశ్వర్, బద్రి. మల్లేశం,మాజీ సర్పంచ్ లు, మెదక్ పట్టణం, మెదక్, హవెలిఘనపూర్, పాపన్నపేట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డిని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.


**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**
టిపీటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి సోమవారం మెదక్ పట్టణంలో కొండల్ రెడ్డిని వారి నివాసంలో పరామర్శించారు.వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు, నాయకులు లింగారెడ్డి, ప్రభు రెడ్డి, మేడిశెట్టి.శంకర్,మహమ్మద్, మెహన్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.



## నూతన వీధి దీపాల ఏర్పాటు

**మల్లపూర్ డిసెంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ ఆధ్వర్యంలో నూతన వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ మాట్లాడుతూ... గత రెండేళ్లుగా గ్రామాలలో సర్పంచులు లేకపోవడం వలన, గ్రామాలలో పాలనా గాడి తప్పిందని అధికారులు పట్టించుకోకపోవడంతో అనేక గ్రామాల్లో వీధిలైట్లు వెలగలేదని ఎట్టకేలకు సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టడంతో వీధి దీపాల మరమ్మతులు చేపట్టమని తెలిపారు.మరమ్మతులకు గురైన వాటి స్థానంలో సోమవారం నూతన వీధి దీపాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందని గ్రామపంచాయతీ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వీనిత, కారోబార్ సుధాకర్, ఉపసర్పంచ్ గణవేణి నందిని మల్లేష్, గ్రామపంచాయతీ పాలక సభ్యులు కలసాని రాజన్న, బాస రాజారెడ్డి, కత్తి నరేష్, భైర రాజు, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# భూమి కోసం పరుశురాం నన్ను చంపాలని చూస్తున్నాడు

**బండి నాగరాజు : పరిటాల కుటుంబం అరాచకం తప్ప అభివృద్ధి చేసిందేమీలేదు -రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**

**సవితమ్మ అక్కా...పార్థసారథి అన్నా నా కుమారుడిని కాపాడండి - బండి నాగరాజు తల్లి బండి బాల కొండమ్మ**

**కలెక్టర్ ఆనంద్, ఎస్పి జగదీష్‌ను కలిసి ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**







**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
ఆత్మకూరు మండలం బి.యాలేరులో రౌడీషీటరు బండి పరుశురాంను రెచ్చగొడుతున్న పరిటాల కుటుంబం పావుగా వాడుకుంటోందని రాప్తాడు మాజి ఎంఎల్ఎ, వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం బి.యాలేరు బాధితులతో కలిసి కలెక్టర్ ఆనంద్, ఎస్పి జగదీష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీత దౌర్జన్యాలు, దుర్మార్గాలు, ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఆత్మకూరు మండలం సిద్ధరాంపురంలో కురుబ బాలన్న మీద పరిటాల సునీత బంధువులు దాడి చేశారు. సింగంపల్లిలో శేఖరప్ప మీద పరిటాల సునీత బంధువులు దాడి చేశారు. తోపుదుర్తిలోనూ కురుబ కులస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బి.యాలేరులో బండి పరుశురాం అనే రౌడీషీటరును రెచ్చగొడుతూ పావుగా వాడుకుంటున్నారు. మాపై అసత్య ఆరోపణలు చేస్తుంటే పరిటాల కుటుంబం పైశాచిక ఆనందం పొందుతోంది. రాజకీయ ఆశ, నాగరాజు భూమిని లాక్కుని ఇపిస్తామని ఆశ కల్పించి పరుశురాంతో దుర్మార్గపు ఆరోపణలు చేయిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అయితే తలుపూరులో పరమేశ్వరరెడ్డి అనే వ్యక్తికి గత ప్రభుత్వంలో ఇచ్చిన మిట్టీ పట్టా విషయమై కురుబ కులానికి చందిన గోసల వారికి ఆయనకు గొడవలు వస్తే వారిద్దరి మధ్య సయోధ్య కుదిర్చేందుకు మేము ప్రయత్నించాం. బాలాజీ కురుబలను రెచ్చగొట్టి పరమేశ్వరెడ్డిని నరికించాడు. ఇప్పుడు అదే గోసల వారికి 15 ఎకరాల భూ సమస్య వస్తే అన్నదమ్ముల మధ్య గొడవలు సృష్టించి కొట్టుకునేలా చేసి కేసుల పాలై కోర్టుల చుట్టూ తిరిగేలా చేశారన్నారు. బి.యాలేరులో వారి పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు మలరాయుడు కుమారుడు ప్రసాద్ స్కూల్ ఎన్నికల్లో పోటీ చేస్తే బండి పరుశురాం తండ్రికి పదవి ఇప్పించాలని ప్రసాద్‌పై పోలీసులతో దాడి చేయించి అర్ధరాత్రి దాకా పోలీస్‌స్టేషన్‌లో నిర్భంధించి ఎన్నికలు జరుపుకొన్నారు.

### దౌర్జన్యాలతో ఆదిపత్యంతో అధికారాన్ని చేజిక్కించుకుని

మజ్జిగ లింగమయ్యను పరిటాల సునీత తమ్ముడు ధర్మవరపు రమేష్, ఆయన కుమారుడు హత్య చేశారు. ఆపాపం జిల్లా అంతా పాకింది. అన్యాయంగా కురుబ కులస్తుడిని పొట్టన పెట్టుకున్నారనేది కురుబ కులస్తుల్లోకి వెళ్లింది. వచ్చే ఎన్నికల్లో పరిటాల సునీత ఓటమి కోసం కురుబ కులస్తుందలందరూ కంకణం కట్టుకుని ఉన్నారు. ఇలాంటి సమయంలో బండి పరుశురాంను మాపై రెచ్చగెట్టిస్తున్నారు. మేము కాని, మా పార్టీ వారు కాని ప్రతి చర్యకు పాల్పడితే దాన్ని బూతద్దంతో చూపించాలని పరిటాల కుటుంబం పన్నాగం పన్నిందన్నారు.ఇప్పటికీ పరిటాల కుటుంబం చాలా వెనుకబాటుగా ఆలోచిస్తోంది. ఇంకా వారు మారలేదు. ఎంతసేపు దౌర్జన్యాలతో ఆదిపత్యంతో అధికారాన్ని చేజిక్కించుకుని తద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని చూస్తున్నారు. ఈ విధానానికి స్వస్తి పలకండి అని అన్నారు.

### వేలాదిమందికి ఉచిత బోర్లు

మీరు ఎంత రెచ్చగొట్టినా మేము ఓర్పుగానే వెళ్తాం. వందల ఎకరాలు కల్గిన తోపుదుర్తి కుటుంబంలో మేం పుట్టాం. రాజకీయాలు, ఫ్యాక్షన్ కోసం వందల ఎకరాలు పోగొట్టుకున్నాం. నేను రాజకీయాల్లోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటిదాకా రాజకీయాలు, ప్రజా సేవ కోసం వంద కోట్లు ఖర్చు చేశా. వేలాదిమందికి ఉచిత బోర్లు వేయించాం. సిద్ధరాంపురంలో ప్రభుత్వం ఇళ్లు కట్టకపోతే మేమే కట్టించి ఇచ్చాం. ఆత్మకూరు ఎస్సీ కాలనీకి మేమే భూమి కొని ఆర్టీటీకి అప్పగించి ఇల్లు కట్టించాం. బి.యాలేరులోని జగనన్న కాలనీకి కేటాయించిన భూమికి కూడా రైతుకు డబ్బులు మేమే కట్టాం.

### ప్రజల ప్రేమ కోసం ఆస్తులు పోగొట్టుకున్న కుటుంబం మాది

అక్కసు, బాధతతో నిత్యం ఆ కాలనీలో పట్టాలు పొందిన వారిపై దౌర్జన్యాలు చేయడం, ఆ ప్లాట్లను కబ్జా చేయాలని చూస్తున్నారు. అరాచకం తప్ప అభివృద్ధి చేసిందేమీలేదు. పేరూరు డ్యాంకు మా సొంత నిధులతో నీళ్లు తెచ్చాం. అమ్మ డెయిరీని ఏర్పాటు చేశాం. ఎన్నో దేవాలయాల నిర్మాణాలకు డబ్బులిచ్చాం. ఆస్పత్రులు, కోవిడ్ కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. మా సొంత నిధులతో రోడ్లు వేశాం. కాలువలు తవ్వాం. ప్రజల ప్రేమ కోసం ఆస్తులు పోగొట్టుకున్న కుటుంబం మాది. అలాంటి మాపై ఒక రౌడీషీటరుతో నిరాధరమైన ఆరోపణలు చేయించి మీరు పైశాచికం ఆనందం పొందుతున్నారు. తాము 70 శాతం పూర్తి చేసి పెండింగ్ ఉన్న పీఏబీఆర్ పైపులైను పనులు పూర్తి చేయించి ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు తాగునీరు ఇప్పించండి. పాపంపేట భూముల్లో వందలాది కోట్లు కొట్టేయాలని చూస్తు ప్రజలు ఛీ కొట్టారు. ఇప్పటికైనా సిగ్గుపడండి. పరిటాల కుటుంబం ఇప్పటికే రాజకీయంగా భూస్థాపితం అయి న్యారు.

### "భూమి కోసం పరుశురాం నన్ను చంపాలని చూస్తున్నాడు బండి నాగరాజు"

మానాన్న వాళ్లు ఐదుగురు సోదరులు. తాత నుంచి సక్రమంచిన ఆస్తి అందరికీ సమానంగా ఉంది. మానాన్నకు వచ్చిన భాగం నా అవసరాల రిత్యా తోపుదుర్తి గ్రామంలోని ఎస్సీలకు ఆయకం పెట్టా. ఇందులో తోపుదుర్తి చందుకు ఏమాత్రం సంబంధం లేదు. అనవసరంగా రాజకీయం చేయాలని చూస్తున్నారు. మా భాగం కూడా మా పెద్దనాన్న కుమారుడు బండి పరుశురాం పేరిట చేయించాలని బెదిరిస్తున్నాడు. నాకు పిల్లలు లేరు. ఈ కారణంగానే మా భూమి ఇవ్వాలని లేకుంటే చంపుతానని పరుశురాం బెదిరిస్తున్నాడు.

### "సవితమ్మ అక్కా...పార్థసారథి అన్నా నా కుమారుడిని కాపాడండి %-% బండి నాగరాజు తల్లి బండి బాలకొండమ్మ"

సవితమ్మ అక్కా...పార్థసారథి అన్నా నా కుమారుడిని కాపాడండి. మా భూమిని కాజేయాలని చూస్తున్న బండి పరుశురాం...పరిటాల సునీత, బాలాజీ అండ చూసుకుని నా కుమారుడిని చంపాలని చూస్తున్నాడు. మీ అందరికీ నమస్కారం అక్కా..అన్నా. మా వాడిని కాపాడండి

### "పరిటాల సునీత, కుమారుడు, సోదరుల మీద చర్యలు తీసుకోవాలి - న్యాయవాది నాగన్న"

ప్రతినిత్యం రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీత, ఆమె కుమారుడు, సోదరులు ఏదో ఒక సమస్య పెడుతూనే ఉంటారు. అన్నదమ్ములు, కురుబల మధ్య లేదా కురుబలు ఇతర కులాల మధ్య అయినా చిచ్చు పెట్టాలని చూస్తుంటారు. బండి నాగరాజుకు సంబంధించిన ఆస్తిపై అనవసరంగా బండి పరుశురాం అనే వ్యక్తికి రెచ్చగొడుతూ ఆయన జీవితానికి ముప్పు తెస్తున్నారు. ఇటు బండి నాగరాజు జీవితానికి కూడా ముప్పు తెస్తున్నారు. వారువారు కొట్టుకుని చంపుకొని కేసుల పాలైతే ఆమాటున వీరు పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. పరిటాల సునీత, కుమారుడు, సోదరుల మీద చర్యలు తీసుకోవాలి..

# మైతాపూర్లో రెండో విడత మజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్లు

**రాయికల్ పట్టణం డిసెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో రెండవ విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల కు మైతాపూర్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ భూమి పూజ చేసి ముగ్గులు పోయడం జరిగింది

మైతాపూర్ గ్రామానికి చెందిన బొమ్మెన సాయమ్మ,పారిపెల్లి వర్షిణి,పురాణం సుస్మిత,పస్తం నాగమణి,చందా శ్రావణి,ఐలేని రాజవ్వ,బూస నవ్య,బొమ్మెన లతిక లకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల కు ఈరోజు గ్రామ సర్పంచ్,ఇందిరమ్మ కమిటీ చైర్మన్ తలారి నాగమణి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ పంచాయతీ పాలకవర్గం తో కలిసి కొబ్బరికాయ కొట్టి ముగ్గులు పోశారు

కొత్తగా ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకునే వాళ్ళు గ్రామ సర్పంచ్ ను ఇందిరమ్మ కమిటీ ని సంప్రదించాలి అని అర్హులైన వారికీ ఇండ్లు



మంజూరు చేస్తాం అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపిరాజ రెడ్డి తెలిపారు
ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపి రాజరెడ్డి,ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ బాషా,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొల్ల నారాయణ,బేతి రాధవ్వ,తలారి రాజేష్,మోర్తాడ్ బాలయ్య వార్డ్ సభ్యులు అనుమల్ల రమ,కొల్ల ప్రమీల,బూస గంగమల్లయ్య,లింగం పెల్లి లక్ష్మణ్ నాయకులు నేమిల్ల స్వామిరెడ్డి,బొమ్మెన బాబు,అనుమల్ల సత్యనారాయణ,పురాణం భవాని, మిట్టపెల్లి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ కేశవనాథ ఆలయంలో చండి పరివార్ ఆధ్వర్యంలో

# శాస్తా ప్రీతి మహోత్సవం









**రాయికల్ పట్టణం డిసెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం చెన్నకేశవనాతపంచముఖ లింగేశ్వర స్వామి ఆలయ మంటప ఆవరణలో చండీ పరివార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల భక్తుల సహకారంతో అయ్యప్పకు ఇష్టమైన శాస్తా ప్రీతి మహోత్సవం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా స్వామివారిని ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి పల్లకిలో ఊరేగింపుగా తీసుకువచ్చి స్వాములందరూ మంటపములోకి ఆహ్వానించారుబ్రహ్మశ్రీ మునుగోటి సత్యనారాయణ శర్మ. సాయి సుధీర్ శర్మ. గురుత్వంలో ఉదయం ధ్వజారోహణం, గణపతి హెూమం, అష్ట శాస్త ఆరాధన మరియు సాయంత్రం స్వామివారి అభిషేకం మరియు మహా పడిపూజ నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు మధ్యాహ్నం పూజ లో పాల్గొన్న స్వాములకు భక్తులకు అన్న ప్రసాదం మరియు సాయంత్రం అల్పా హారం ఏర్పాటు చేశారు

ఈ కార్యక్రమంలో భక్తులు, పుర ప్రముఖులు, స్వాములు, పరివార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్లో ఉత్తర ద్వారం కలిగిన

# లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం....

**---ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏకైక ఉత్తర ద్వారం కలిగిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం రాయికల్లో -ఆలయ అర్చకులు తిరునగిరి నర్సయ్య**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో ఈరోజు ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఆలయములో ప్రత్యేక పూజలు ఉంటాయని ఆలయ అర్చకులు తిరునగరి నరసయ్య వేణుగోపాల్ తెలిపారు ఉదయము 5 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు తెరిచి ఉంటుంది భక్తుల సౌకర్యం కొరకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆలయ అర్చకులు తిరునగిరి నరసయ్య తెలిపారు ఈ ఆలయం ఉత్తర ద్వారం ఉండడం విశేషం జిల్లాలో ఉత్తర ద్వారం కలిగిన ఏకైక దేవాలయం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఇక్కడికి పలు మండలాల నుండి భక్తులు వస్తుంటారు జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఖానాపూర్ మల్లాపూర్ కడెం మండలాల ప్రజలు భక్తులు హాజరై స్వామినీ దర్శించుకుంటారని అలాగే ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న గుడేటి కాపు సంఘం మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ మున్సిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు విశ్వశాంతి పాఠశాల యజమాన్యం మచ్చ గంగాధర్ గడ్డం గంగారెడ్డి ఏన్గు మల్లారెడ్డి మహేందర్ రెడ్డి సురకంటి రాజిరెడ్డి సింగిరెడ్డి రాజిరెడ్డివెలుమా నారాయణ ఆలయ అర్చకులు తిరునగిరి వేణుగోపాల్ నర్సయ్య శ్రీకాంత్ గోవిందుల శ్రీనివాస్ లు తెలిపారు



# జిల్లా వైద్యాధికారిగా సుజాత నియామకం

## - కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఉత్తర్వులు



**రాయికల్ పట్టణం డిసెంబర్29( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జిల్లా వైద్యాధికారి ఏ శ్రీనివాస్ అకాల మరణంతో ఖాళీ అయిన జిల్లా వైద్యాధికారి ( డి ఎం హెచ్ ఓ) పదవికి సుజాతను నియమిస్తూ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకి ఏ శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడం జిల్లావ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో వైద్య సేవలు అంతరాయం లేకుండా కొనసాగించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి సుజాతను నూతన జిల్లా వైద్యాధికారిగా నియమించింది. సుజాతకు వైద్య పరిపాలనలో విశేష అనుభవం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మెరుగుపరచడం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆమె విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# రాయికల్ ఎస్సై సుధీర్రావును శాలువా తో సన్మానించిన చెర్ల కొండాపూర్ సర్పంచ్ దేవుని రవి



**రాయికల్ పట్టణం డిసెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలంచెర్ల కొండాపూర్ గ్రామ సర్పంచ్ దేవుని రవి ఈరోజు రాయికల్ పోలీస్ ఎస్ఐ సి హెచ్ సుధీర్రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఎస్ఐ సుధీర్ రావు మాట్లాడుతూ మీ గ్రామానికి ఏ అవసరం ఉన్న నాకు తెలిపాలని శాంతి భద్రతలకు విగాదం కలగాకుండా చూడాలని ఎస్ఐ సుధీర్ రావు సర్పంచ్ దేవుని రవిని కోరారు ఈ కార్యక్రమంలో రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గన్నే రాజిరెడ్డి తదితరులున్నారు

# జగిత్యాల యావరు రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ నియోజకవర్గానికి సంబంధించి జగిత్యాల పట్టణంలో యావర్ రోడ్డు వంద పిట్లా రోడ్డుగా విస్తరించాలని ఈరోజు అసెంబ్లీలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సభాముఖంగా కోరారు స్పీకర్ అనుమతితో చాలాపాత మున్సిపాలిటీ కాబట్టి మాకు 60 నుండి 70 పిట్ల ఉండే కానీ 2021జి ఒ ద్వారా 100 ఫీట్ల రోడ్డుగా విస్తరించాలని మున్సిపాలిటీ అనుమతి ద్వారా ప్రభుత్వానికి విన్నవించామాని దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ మినిస్టర్ గా ఉన్నారని డిటిఆర్ ద్వారా లేక గవర్నర్ కోటాలో నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించే ఏర్పాటు చేయాలని అలాగే మాది ఇరిగేషన్ ప్రాంతమని మాకు కాలువలు అవసరం ఉన్నాయని ఇక్కడ రోల్ల వాగు పనులు పూర్తయి గేట్లు ఫిట్ చెయ్యక అటవీశాఖఅనుమతిలేదని, అటవీ శాఖ ను ఇరిగేషన్ శాఖ ను సమన్వపరిచి మాకు అనుమతులు ఇప్పించలని ఈ విషయంలో రాష్ట్ర మా జిల్లా మంత్రివర్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ కు తెలుసునని రోళ్ళ వాగు పనులు కూడా తొందర్లో అనుమతి ఇప్పించే ఏర్పాటు చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని ఆయామంత్రులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరారుద


# రాయికల్ మండలంలో ఉపాధిహామి పథకం సామాజిక తనిఖీలు



**రాయికల్ పట్టణం డిసెంబర్29( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా 01 ఏప్రిల్ 2024 నుండి 31మార్చి 2025 వరకు మండలంలోని 32 గ్రామపంచాయతీల పరిధిలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నారు అందులో భాగంగా కిష్టంపేట గ్రామంలోని తిరుమల శంకర్ అనే రైతుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్ తోట తనిఖీ బృందం సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారుఅలాగే కిష్టంపేట గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనుల వివరాలను అడిగి తెలుసుకుంటూ పని జరిగిన ప్రదేశాలను సందర్శించి గతంలో పనులు జరుగుతున్న సమయంలో తీసిన కొలతలకు ప్రస్తుతం ఉన్న కొలతల తేడాలను చూస్తున్నారు ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ డిఆర్పీ రోగాల జైపాల్,బైకేని అంజలి, పోతుగంటి సాహితి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, ఉపాధి హామీ మేట్ కందుల రమేష్, జోగిని పెల్లి సతీష్, రైతులు తిరుమల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటైన ఏఎస్ బేకరీ

## తక్కువ ధరలో నాణ్యమైన కేక్స్,



**ఆందోల్ డిసెంబర్ 29 లి( రిపబ్లిక్ న్యూస్)** జోగిపేట పట్టణం గల అంబేద్కర్ చౌరస్తా దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన ఏఎస్ బేకరీలో తక్కువ ధరలో నాణ్యమైన కేక్స్ , ఎగ్ పఫ్, బర్గర్ సామాన్య ప్రజలకు తక్కువ ధరల్లో అందుబాటులోకి తీసుక వచ్చిన ఏఎస్ బేకరీ. అంతేకాకుండా ప్రత్యేకమైన ఆఫర్లు నూతన సంవత్సరంగా ఉంటాయని ఏఎస్ బేకరీ యాజమాన్యం తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో చోటు ఖాన్, అడ్డు, ఆబెత్, చున్ను, గౌస్, దిలీప్, మొహిష్, ఆబేద్, ఆసిఫ్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

# ముక్కోటి ఏకాదశి అత్యంత పవిత్రం

## వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచే రోజు -30న ముక్కోటి ఏకాదశి పర్వదినం

**తిరుమల, డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే 'మార్గం' మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది. ఈ రోజున వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు, ప్రసంగాలు ఉంటాయి. ఈ రోజున ముఖ్యమైనవి ఉపవాసం, జాగరణ. అటు తర్వాత జపం, ధ్యానం. విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా మహావిష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచాడనీ, తమ కథ విని, వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠం ప్రవేశం కల్పించాలనీ వారు కోరారు. అందుజేతనే ఆ రోజును వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాల ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. కానీ ఈ రోజు భక్తులు ఆ




ఉత్తరద్వారం గుండా వెళ్ళి దర్శనం చేసుకొంటారు. తిరుపతిలో కూడా ఈ రోజును వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరిచి ఉంచుతారు. పద్మ పురాణం ప్రకారం విష్ణువునుంచి ఉద్భవించిన శక్తి ముర అనే రాక్షసుడిని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి. ముర అనే రాక్షసుడి దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువు శరణువేడగా ఆయన వాడితో తలపడి వాడిని సంహరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశించాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువును ముర సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చి వేసింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అని పేరు పెట్టి వరం కోరుకోమని చెప్పాడు. ఆ రోజున ఉపవాసం ఉన్న వారి పాపాలను పరిహరించాలని ఆమె కోరింది. ధనుర్మాస శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిచ్చాడు. వైకుంఠ ఏకాదశి రోజు ముర బియ్యంలో దాక్కుంటాడని, అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు. ఈ రోజున ఉపవాసం ఉంటే మిగతా 23 ఏకాదశులు ఉపవాసం ఉన్నట్టే అని విష్ణుపురాణం చెబుతోంది. ముర అంటే తామసిక, రాజసిక గుణాలకు, అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. వరి అన్నంలో ముర నివాసం ఉంటాడు కనుక మందబుద్ధిని ఇచ్చిని జాగురూకతను దెబ్బతీస్తాడని అంతరార్థం. ఏకాదశినాడు ఉపవాసం ఉండి, ద్వాదశినాడు అన్న దానం చేస్తారు. ఒకరోజు భోజనం చేయక తరువాతి రోజు చేయడం వలన జిహ్వాకు భోజనం రుచి తెలుస్తుంది. గీతోపదేశం జరిగిన రోజు కనుక 'భగవద్గీత' పుస్తకదానం చేస్తారు.


### ద్వారకా తిరుమలలో ఏకాదశి ఏర్పాట్లు

**వేకువజామున 5గంటల నుంచే ఉత్తరద్వార దర్శనం**

ద
ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం అవుతుంది. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనాన్ని చేసుకుంటారు. ద్వారకా తిరుమలకు ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి రానున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా వచ్చే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది స్వామివారి గిరిప్రదక్షణ, నిజరూప దర్శనంతో పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ అధికారులు పేర్కొన్నారు. స్వామివారి గిరి ప్రదక్షణ ఈనెల 29వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కానుంది. ఆలయ మొదటి మెట్టు వద్ద నుంచి ఈ ప్రదక్షణ మొదలుకానుంది. గిరి ప్రదక్షణ ఆలయం నుంచి సుమారు 5 కిలోమీటర్ల దూరం వరకు కొనసాగుతుంది. గిరి ప్రదక్షణ నేపథ్యంలో భక్తులు స్వామి వారి ఆలయం చుట్టూ పాదయాత్ర చేస్తారు. ఆలయంలో స్వామి వారి నిజరూప దర్శనం ఈనెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉండనుంది. ఈ క్రమంలో భక్తులు స్వామి వారి పూజా అర్చనలో పాల్గొని నిజరూపాన్ని ప్రత్యక్షంగా దర్శించుకునే అవకాశాన్ని ఆలయ అధికారులు కల్పిస్తారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

**గార్లకు చెందిన ఇద్దరు యువతుల దుర్మరణం**



**మహబూబాబాద్,డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ఘాట్‌రోడ్డులో జరిగిన కారు ప్రమాదంలోఇద్దరు యువతులు దుర్మరణం చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన పులఖండం మేఘనారాణి (25), ముల్కనూరుకు చెందిన కడియాల భావన (24) మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. అక్కడ ఎమ్మెస్ పూర్తిచేసి ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. మేఘన, భావన సహా మొత్తం 8 మంది స్నేహితులు రెండు కార్లలో కాలిఫోర్నియాలో టూర్‌కి బయల్దేరారు. ఈ క్రమంలో అలబామా హిల్స్ రోడ్డులో మలుపు వద్ద మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు లోయలో పడింది. దీంతో వారిద్దరూ మృతిచెందారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. యువతుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీం జోక్యం

**కుల్దీప్ సింగ్ సెంగార్‌కు బెయిల్ రద్దు చేస్తూ ఉత్తర్వులు**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీమ్ ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ అత్యాచార కేసులో.. బీజేపీ బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ ఇద్దరు న్యాయవాదులు సుప్రీం కోర్టులో దాఖలు చేశారు. మరోవైపు ఇదే విషయమై.. సీబీఐ కూడా సర్వోన్న న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్లు వేసింది. కుల్దీప్ బయటకు వస్తే కేసుపై ప్రభావం పడే అవకాశముందని సీబీఐ పేర్కొంది. ఈ వ్యాజ్యంపై సీజేఐ సూర్యకాంత్, న్యాయమూర్తులు జేకే.మహేశ్వరి, జస్టిస్ అగస్టీన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం.. సోమవారం విచారణ చేపట్టింది. బాధితురాలి భద్రతకు సంబంధించిన అంశాలతో సీబీఐ ప్రస్తావించిన అంశాలను ధర్మాసనం పరిశీలించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులను నిలిపివేయడంతో పాటు నిందితుడు కుల్దీప్ సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. బెయిల్ రద్దు పిటిషన్‌పై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సెంగార్‌ను ఆదేశించింది.
ఉత్తర్ ప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో 2017లో 17ఏళ్ల ఓ బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే, నాటి బీజేపీ నేత కుల్దీప్ సెంగార్ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా తేలాడు. అయితే.. ఈ కేసు విచారణలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. 2018లో ఈ కేసును సీబీఐ విచారణ చేపట్టింది. ఆ తర్వాత యూపీ ట్రయల్ కోర్టు, ఢిల్లీ కోర్టులకు మారింది. 2019 డిసెంబర్‌లో కుల్దీప్ దోషిగా తేలడంతో అతనిపై జీవితఖైదు విధించింది న్యాయస్థానం. అయితే.. తాజాగా ఈ కేసులో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. సెంగార్‌కు పోక్సో చట్టం వర్తించదని.. ఢిల్లీ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

# కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

**కేంద్రం తీరుపై మండిపడ్డ కూనంనేని**

**హైదరాబాద్,డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్‌లైన్ పెట్టి మరీ చంపుతున్నారని సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రజల కోసమా అదానీ, అంబానీలాంటి కుబేరుల కోసమా తేల్చాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజా తిరుగుబాటు ఉద్యమాలు తప్పవన్నారు. మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణ హోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

# హెచ్-1 వీసాలపై కక్ష సాధింపు ధోరణి

**అధికారంలోకి వచ్చిన ఏడాదిగా బెదిరింపులు -ట్రంప్ తీరుపై ఇంటాబయటా విమర్శలు**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
వీసా కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. భారత విదేశాంగశాఖ అమెరికాతో సంప్రదింపులు జరిపినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు. అయితే ఇదంతా కేవలం భారత్ పట్ల ట్రంప్ అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరిగానే గుర్తించాలి. ప్రజలు ఇబ్బంది పడుతున్నా, టెక్ కంపెనీలు సూచించినా ట్రంప్ వైఖరిలో మార్పు రాలేదు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత భారత్‌కు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. ఇప్పటి వరకు ఆయన తీసుకున్న నిర్ణయాలు అన్ని రకాలుగా భారత్‌ను కష్టాల్లో పడేశాయి. హెచ్ 1 బీ వీసాల పీజు భారీగా పెంచేశారు. హెచ్ 1బీ వీసా ఫీజులను ఏడాదికి 1,00,000 డాలర్లు వరకు పెంచారు. హెచ్ 1బీ వీసాల రుసుము పెంచిన కొన్ని రోజులకు మరో దారుణమైన నిర్ణయం తీసుకున్నారు. విదేశీ చిత్రాలపై ఏకంగా 100 శాతం టారీఫ్‌లు విధించారు. అమెరికాలో భారతీయ సినిమాలకు మంచి ఆదరణ ఉంటుంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో భారత చిత్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడింది. ఇంతటితో ట్రంప్ కక్ష సాధింపు చర్యలు ఆగలేదు. భారత్‌నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే బియ్యంపై 50 శాతం టారీఫ్‌లు విధించారు. ఒకరకంగా చెప్పాలంటే 2025లో భారత్, అమెరికాల మధ్య సంబంధం టారీఫ్‌ల వివాదంతోటే గడిచిపోయింది. అవకాశం ఉన్న ప్రతీ దానిపై ట్రంప్ టారీఫ్‌లు వేసేశారు. తమ దేశంతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కోపంతో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కారణంతో ఆగస్టు నెలలో భారత్‌పై ఏకంగా 50 శాతం టారీఫ్‌లు వేశారు. రెండు దేశాల మధ్య చర్చలు జరిగినా ఫలితం లేకుండా పోయింది. రష్యాతో ఇండియా ఆయిల్ కొనుగోలు చేయటం ఇష్టం లేని ట్రంప్ బెదిరింపులకు దిగారు.






రష్యాతో వ్యాపారం మానుకోకపోతే మరిన్ని టారీఫ్‌లు వేస్తామని హెచ్చరింరు. ఇలాంటి సమయంలో గత ఆగస్టు నెలలో ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. అక్కడ మోదీ, పుతిన్, జిన్ పింగ్ కలిశారు. పలు ఒప్పందాలు చేసుకున్నారు. ఈ ముగ్గురూ కలవటంపై ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో సెప్టెంబర్ 5వ తేదీన క్రిప్టిక్ మెసేజ్ పెట్టారు. డిసెంబర్ 8వ తేదీన అధ్యక్షుడు ట్రంప్ వైట్ హౌస్‌లో మాట్లాడుతూ అమెరికాలోని రైతులకోసం మల్టీ బిలియన్ డాలర్ రిలీఫ్ ఫ్యాకేజ్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా భారత్, ఇతర ఆసియా దేశాలనుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వ్యవసాయ ఉత్పత్తులపై విమర్శలు సైతం గుప్పించారు. ఇతర దేశాలనుంచి వస్తువుల్ని అమెరికాలోకి దిగుమతి చేసుకోవటం స్థానిక ఉత్పత్తిదారులకు సవాలుగా మారిందని అన్నారు. స్థానిక ఉత్పత్తిదారులను రక్షించటం కోసం, దిగుమతులకు అడ్డుకట్ట వేయటం కోసం భారీ మొత్తంలో టారిఫ్‌లు వేస్తామని స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ.. 'రైతులు ఎంతో అవసరమైన జాతీయ ఆస్థి. అమెరికాకు వెన్నెముక లాంటి వారని అన్నారు. రష్యా, చైనాలను తమ దారిలోకి తెచ్చుకోవడానికి భారత్‌ను అమెరికా పావుగా వాడుకుంటోందని అమెరికాకు చెందిన రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ తీసుకునే నిర్ణయాల వల్ల అమెరికాకు లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని అంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే సంబంధాలు మరింత దారుణంగా దెబ్బతింటాయని హెచ్చరిస్తున్నారు. అయితే, రెండు దేశాల మధ్య భవిష్యత్ వాషింగ్టన్, ఢిల్లీ తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. 2026లో అయినా రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని అమెరికన్లు కూడా ఆశగా ఉన్నారు. ముఖ్యంగా వీసా వ్యవహారాలపై సరైన నిర్యం తీసుకోకుంటే తక్షణ ఇబ్బందులు తప్పేలా లేవు.

# ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం స్టే

**కొత్తకమిటీతో ఆరావాళిపై అధ్యయనానికి ఆదేశం**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమవారం విచారణ సందర్భంగా కీలక నిర్ణయం ప్రకటించింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కు తీసుకుంది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై స్టే విధించింది. గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటో కేసులో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100 మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరంగా పలు రాష్ట్రాలకు రక్షణ కవచంగా ఉన్న ఆరావళి పర్వతాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనానికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త నిర్వచనం



జాతీయస్థాయిలో దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. గత నెల తాను ఇచ్చిన ఆదేశాలను సోమవారం నిలిపివేసింది. 'కోర్టు ఆదేశాలు, కమిటీ సిఫార్సులు నిలిపివేయడం అవసరమని మేం భావిస్తున్నాం. కొత్త కమిటీ ఏర్పాటయ్యేవరకు ఈ స్టే అమల్లో ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. కొత్త నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. ఇక్కడ అక్రమంగా పొందిన అనుమతులతో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతోందని ఎప్పటినుంచో ఆందోళన ఉంది. ఇలాంటి సమయంలో 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలంటూ కేంద్రం కొత్త నిర్వచనం చెప్పింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించింది. దీనివల్ల హరియాణా, రాజస్థాన్, గుజరాత్, దిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరావళి పర్వత శ్రేణులు ఉన్న రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిషేధం విధించింది. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణుల సమగ్రతను పరిరక్షించేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. విచారణ సందర్భంగా తాత్కాలిక దరఖాస్తుదారుల ప్రవర్తనపై సీజెఐ తీవ్ర అసంతృప్తి చెందారు. ఆరావళి పర్యతాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, పర్యావరణ ముప్పునకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించింది. ఈ కేసును జనవరి 21న వివరణాత్మకంగా విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.





# రాజాసాబ్ ట్రైలర్ 2.0...

## ఇది మరో లెవెల్!

హారర్, కామెడీ, రొమాన్స్ అంశాలతో కూడిన ఎంటర్‌టైనర్‌గా చిత్రం2026 సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్త రిలీజ్‌పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న కొత్త చిత్రం 'ది రాజాసాబ్' నుంచి ట్రైలర్ 2.0 విడుదలైంది. హారర్, కామెడీ, రొమాన్స్ అంశాల కలబోతగా ఉన్న ఈ ట్రైలర్, సినిమాపై అంచనాలను మరింత పెంచింది. భారీ విజువల్స్, అద్భుతమైన వీఎఫ్ఎక్స్‌తో కూడిన ఈ ట్రైలర్‌ను చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రాన్ని 2026 జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.దర్శకుడు మారుతి తనదైన మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దినట్లు ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. "నువ్వు ఒంటరివి కావు" అనే ట్యాగ్‌లైన్‌తో మొదలైన ఈ వీడియో, ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇస్తానని హామీ ఇస్తోంది. ప్రభాస్ వింటేజ్ లుక్స్, కామెడీ టైమింగ్ ఆకట్టుకుంటున్నాయి. తమన్ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రభాస్ సరసన మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ నటులు సంజయ్ దత్, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'అప్పలసూరి'గా జగపతిబాబు...




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా నుంచి చిత్రబృందం ఒక కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు జగపతిబాబు పోషిస్తున్న పాత్రను, ఆయన ఫస్ట్ లుక్‌ను సోమవారం అధికారికంగా విడుదల చేసింది. ఈ సినిమాలో జగపతిబాబు 'అప్పలసూరి' అనే శక్తివంతమైన, ప్రభావవంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటన మరోసారి మాస్టర్‌క్లాస్‌గా నిలుస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో జగపతిబాబు తనదైన విలక్షణమైన లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. అసలు, ఆ పోస్టర్ లో ఉన్నది జగపతిబాబే అనేలా ఆయన మేకప్ ఉంది. ఈ పాత్ర సినిమాకు చాలా కీలకం కానుందని తెలుస్తోంది. ఈ పాన్-ఇండియా చిత్రంలో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్ ఓ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది.

# 'శంబాల' పై ప్రభాస్ ప్రశంసలు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు ఏడాదికి ఒక సినిమా అంటేనే అభిమానులకు పండగగా ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం ప్రభాస్ వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా మారిపోయారు. భారీ బడ్జెట్ చిత్రాలు, విభిన్న కథలతో తన కెరీర్‌ను కొత్త దిశలో తీసుకెళ్తున్నారు. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ప్రభాస్ తాజా చిత్రం 'రాజాసాబ్' విడుదలకు సిద్ధంగా ఉంది.హారర్, కామెడీ జానర్‌లో రూపొందిన ఈ చిత్రంలో ప్రభాస్ ఓ డిఫరెంట్ అవతార్‌లో కనిపించనున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందించగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి. విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ సినిమాపై అంచనాలను గణనీయంగా పెంచాయి. జనవరి 9న ఈ చిత్రం థియేటర్లలో సందడి చేయనుంది.ఇదిలా ఉండగా, తాజాగా ప్రభాస్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తన సినిమాల పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ, తోటి నటుల విజయాలను గుర్తించి అభినందించడం ప్రభాస్‌కు కొత్త కాదు. ఈసారి కూడా అదే చేశారు. టాలీవుడ్ హీరో ఆది సాయికుమార్ నటించిన 'శంబాల' సినిమా విజయం సాధించడంపై ప్రభాస్ స్పందించారు.ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా "ఆది అండ్ టీమ్‌కు కంగ్రాట్యులేషన్స్... 'శంబాల' సినిమా అద్భుతమైన విజయం సాధించింది" అంటూ ప్రశంసలు కురిపిస్తూ మూవీ పోస్టర్‌ను షేర్ చేశారు. ఆది సాయికుమార్, అర్చన అయ్యర్ జంటగా నటించిన 'శంబాల' సినిమాకు యుగంధర్ ముని దర్శకత్వం వహించారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను పొందడమే కాకుండా, బాక్సాఫీస్ వద్ద కూడా నిలకడగా వసూళ్లు రాబడుతోంది.

# శ్రీవారిని దర్శించుకున్న ఛాంపియన్స్




తిరుమల శ్రీవారిని 'ఛాంపియన్' చిత్ర బృందం దర్శించుకుంది. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో సినిమా హీరో రోషన్, హీరోయిన్ అనస్వర రాజన్.. స్వామివారి సేవలో చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

# రూ.600 కోట్లకు అల్లు అర్జున్-అట్లీ సినిమా డిజిటల్ రైట్స్?



టాలీవుడ్ హీరో అల్లు అర్జున్, కోలీవుడ్ మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో కొత్త చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో దీపికా పదుకొనే, మ ృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న, జాన్వీ కపూర్ తదితర స్టార్ హీరోయిన్లు మెరవనున్నారని సమాచారం. అట్లీ, హాలీవుడ్ స్థాయి టెక్నీషియన్లను ఉపయోగించి అత్యాధునిక వీఎఫ్ఎక్స్ హంగులతో ఈ చిత్రాన్ని విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నాడు. 2027 వేసవిలో రిలీజ్ కానున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ మూవీ ఓటీటీ హక్కుల విషయంలో సరికొత్త రికార్డు స ృష్టించబోతున్నట్టు సమాచారం. నెట్‌ఫ్లిక్స్ డిజిటల్ రైట్స్ కోసం ఈ చిత్రానికి ఏకంగా రూ. 600 కోట్ల ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. ఇది అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' కోసం పొందిన రూ. 275 కోట్ల రికార్డును రెట్టింపు కంటే ఎక్కువగా అధిగమించడం విశేషం. అదే జరిగితే... దాదాపు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌లో రూపొందుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఇండియన్ సినీ చరిత్రలో అత్యధిక ఓటీటీ రేట్ సాధించిన సినిమా అవ్వనుంది.ఈ భారీ డీల్ వార్త సోషల్ మీడియాలో ఫ్యాన్స్ మధ్య పెద్ద చర్చకు కారణమవుతోంది. అల్లు అర్జున్ అభిమానులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ "ఇది మా హీరో రేంజ్" అంటూ సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెడుతున్నారు.

# లెనిన్ కోసం భాగ్య శ్రీ వెయిటింగ్..!



అందం, అభినయం ఉన్నా కూడా హిట్ అందుకోవడంలో కాస్త వెనుకబడి ఉంది అందాల భామ భాగ్య శ్రీ బోర్స్. పరెక్ట్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయిన ఈ అమ్మడు తొలి సినిమా మిస్టర్ బచ్చన్ తోనే యూత్ ఆడియన్స్ కి హాట్ ఫేవరేట్ అయ్యింది. మిస్టర్ బచ్చన్ సరిగా మెప్పించలేకపోయినా విజయ్ దేవరకొండ కింగ్ డం తో సత్తా చాటుతుందని అనుకోగా ఆ సినిమాలో ఆమెది హీరోయిన్ కి తక్కువ సైడ్ రోల్ కి ఎక్కువ అన్నట్టుగా చేశారు. కనీసం ఆ సినిమాలో హీరో హీరోయిన్ మధ్య ఉన్న సాంగ్ కూడా తీసేసి భాగ్య శ్రీ ఫ్యాన్స్ ని హర్ట్ అయ్యేలా చేశారు.

ఆ సినిమా రిజల్ట్ ని ఊహించని భాగ్య శ్రీ కాస్త అప్సెట్ అయ్యింది. ఐతే నవంబర్ లో రెండు వారాల గ్యాప్ లో రెండు సినిమాలతో అలరించింది భాగ్య శ్రీ. అందులో ఒకటి కాంత కాగా మరొకటి రామ్ తో చేసిన ఆంధ్రా కింగ్ తాలూకా. రామ్ సినిమా కాస్త సందడి చేసినా కాంత ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఆంధ్రా కింగ్ తాలూకా మంచి సినిమానే కానీ అది ఎందుకో ఆడియన్స్ సరిగా రిసీవ్ చేసుకోలేదు. ఆంధ్రా కింగ్ లో భాగ్య శ్రీ లుక్స్ ఆకట్టుకున్నాయి. ఐతే అమ్మడు నెక్స్ట్ అక్కినేని అఖిల్ తో లెనిన్ సినిమా చేస్తుంది. చేస్తున్న సినిమాలన్నీ రిలీజ్ ముందు బజ్ రావడం ఆఫ్టర్ రిలీజ్ నీరస పడేలా చేయడం భాగ్య శ్రీ కెరీర్ లో ఇప్పటి వరకు అది రిపీట్ అవుతూ వచ్చింది. ఐతే లెనిన్ విషయంలో అది జరగకూడదని అనుకుంటుంది భాగ్యం. కాంత, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా ఆమె గ్లామర్ తో పాటు యాక్టింగ్ టాలెంట్ ని ఆడియన్స్ గుర్తించారు. లెనిన్ తో కమర్షియల్ హిట్ పడితే.. సో లెనిన్ తో కమర్షియల్ హిట్ పడితే అమ్మడు తిరిగి ఫాంలోకి వచ్చినట్టే అవుతుంది. అందుకే లెనిన్ సినిమా కోసం భాగ్య శ్రీ ఆసక్తిగా ఎదురుచూస్తుంది. అసలైతే అఖిల్ లెనిన్ కూడా నవంబర్ రిలీజ్ ప్లాన్ చేశారు కానీ పోస్ట్ ప్రొడక్షన్ ఇంకా కాస్త షూటింగ్ అవ్వకపోవడంతో నెక్స్ట్ ఇయర్ ఫిబ్రవరి లేదా సమ్మర్ రిలీజ్ అనుకుంటున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర? స్టూడియోస్ కలిసి లెనిన్ సినిమా నిర్మిస్తున్నారు. మురళి కిషోర్ అబ్బూరు డైరెక్ట్ చేస్తున్న లెనిన్ సినిమా నుంచి అప్పట్లో వచ్చిన టీజర్ ఇంప్రెస్ చేసింది. ఈ సినిమాలో ముందు హీరోయిన్ గా శ్రీలీలను అనుకోగా ఆమెతోనే టీజర్ వదిలారు. కానీ కొంత షెడ్యూల్ అయ్యాక శ్రీలీల డేట్స్ అడ్జెస్ట్ అవ్వట్లేదని ఆమె ప్లేస్ లో భాగ్య శ్రీని తీసుకున్నారు. మరి భాగ్య శ్రీ ఎదురుచూస్తున్న హిట్ సినిమా లెనిన్ అవుతుందా లేదా అన్నది ఆ సినిమా రిలీజ్ అయ్యాక తెలుస్తుంది.

# మార్చి 6న అల్లు శిరీష్ వివాహం



నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనికతో అక్టోబర్‌లో నిశ్చితార్థం ఘనంగా జరిగింది. తాజాగా శిరీష్ తన పెళ్లి తేదీని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఇన్‌స్టాలో ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అయాన్, అర్హలతో రీల్ చేస్తూ అధికారికంగా చెప్పారు. 'బాబాయ్ సంగీత్ ఎప్పుడు ఉంటుంది' అని వాళ్లు అడగ్గా.. 'మనం దక్షిణాది వాళ్లం.. అలాంటివి చేసుకోం' అని శిరీష్ అన్నారు. అయితే, పెళ్లి ఎక్కడ జరుగుతుంది అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇక అల్లు అర్జున్ - స్నేహారెడ్డి వివాహం కూడా 2011లో మార్చి 6నే జరగడం విశేషం.శిరీష్-నయనికల ప్రేమ ప్రయాణం వరుణ్- లావణ్యల పెళ్లి సమయంలో ప్రారంభమైంది. వీరి పెళ్లికి నటుడు నితిన్ సతీమణి షాలినితో కలిసి హాజరయ్యారు. షాలినితో ఆమె స్నేహితురాలు నయనిక కూడా వచ్చారు. తొలిసారి ఆమెను అప్పుడే చూసినట్లు శిరీష్ తెలిపారు. ఆ పరిచయం స్నేహంగా మారి ఇద్దరి మధ్య ప్రేమ చిగురించినట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 'మా పరిచయం ఎలా మొదలైందంటూ ఏదోఒక రోజు మా పిల్లలు అడిగితే ఇదే చెబుతా. నన్ను తమ సర్కిల్‌లో చేర్చుకున్న నయనిక స్నేహితులందరికీ థాంక్స్' అని చెప్పారు.